


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 19 ఫిబ్రవరి 2026




## చిన్నారి హత్య కేసులో
# నిందితుడు ఆత్మహత్య

**- కనసానివారిపల్లి చెరువులో లభ్యమైన మృతదేహం**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చిన్నారి రిషికప్రియ హత్య చేసిన నిందితుడు కులవర్ధన్ బుధవారం తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, కనసాని వారిపల్లి చెరువులో శవమై కనిపించాడు. స్థానికులు మృతదేహాన్ని గుర్తించి ముదివేడు పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మొదట గుర్తు తెలియని మృతదేహంగా పేర్కొన్నారు. అనంతరం చిన్నారి రిషికప్రియ హంతకుడు కులవర్ధన్‌గా గుర్తించారు. హత్య అనంతరం పట్టణంలో ప్రజాగ్రహం తీవ్రస్థాయికి చేరడంతో ఇతను భయపడి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు చెప్పారు. మదనపల్లి పట్టణం నీరుగట్టువారిపల్లెలోని గోపీనాథ్,స్వర్ణలత దంపతుల కుమార్తె ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియను అదే వీధిలో నివాసముంటున్న అంజలమ్మ కుమారుడు కులవర్ధన్ గంజాయి మత్తులో పాపను ఇంట్లోకి తీసుకెళ్లి దారుణంగా అత్యాచారం చేసి ఆపై హత్య చేసి నీళ్ల డ్రమ్ములో కుక్కిపెట్టిన విషయం పాఠకులకు తెలిసిందేనన్నారు.ఈ నేపథ్యంలో మదనపల్లి పట్టణ ప్రజలు ఏకతాటిపైకి వచ్చి చిన్నారికి జరిగిన అన్యాయంపై నినాదించారు. జాతీయ రహదారులను దిగ్బంధం చేశారు.ప్రభుత్వ పాలనపై దుమ్మెత్తి పోశారు.కూటమి పాలనలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని దూషించారు.కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,గంజాయి, మత్తుపదార్థాలను అరికట్టడంలో తీవ్రంగా వైఫల్యం

మిగతా 2లో

## నందలూరు మండలంలో
# బడా పేదలు




## ప్రభుత్వ భూములు పెద్దల పరం




**-ఒక్క కుటుంబానికి భారీగా ప్రభుత్వ భూములు,,,**

**-కావలసిన ఏర్పాట్లు చేసిన అధికారులు,,**

**పరపతితో ప్రభుత్వ భూములను పని చేసుకున్న భూ కబ్జా దారులు**

పేదసాదలకు పంచాల్సిన ప్రభుత్వ భూములు ప్రభావశీలుల పరం కావడం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. అర్హులైన నిరుపేదలకు ఇల్లు కట్టుకునే హక్కుగా ఇవ్వాల్సిన సర్కారు స్థలాలు, గుట్టుచప్పుడు కాకుండా పెద్దల పేర్లకు మారిపోయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు అధికారులు లంచాలు తీసుకుని అక్రమాలకు అండగా నిలిచారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా ఇది పరిపాలనా వైఫల్యమా? లేక ప్రణాళికా బద్ధమైన భూ దందానా? అన్న ప్రశ్నలకు సమాధానం కోరుతూ ప్రజలు సమగ్ర విచారణను డిమాండ్ చేస్తున్నారు. అసలు ఎక్కడ పట్టాలు ఇవ్వకుండానే ఆన్లైన్లోకి ఎక్కడం, ఫ్రీ హోల్డ్‌గా మారిపోవడం, క్రింది స్థాయి అధికారుల ప్రమేయం లేకుండానే తమ పరపతితో

మిగతా 2లో

# జన జాతర గంగమ్మ దేవత జాతర




**- భక్తుల కోలాహలం నడుమున ఊరేగింపుగా గంగ జాతరకు చేరిన చాగలగుట్టపల్లె గంగమ్మ దేవత అమ్మవారు**

**- లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో దారులన్నీ గంగజాతర వైపే**

**- సంతానాన్ని ప్రసాధించవమ్మ అంటూ వరపడిన మహిళలు**

**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్ల**

**-భక్తుల దాహార్తిని తీర్చిన జర్నలిస్టులు,మానవతా స్వచ్ఛంద సేవాసంస్**

**-జబ్బర్దస్ ఆర్కెస్ట్రాతో ఉర్రుతలూగిన యువత**

**-గంగమ్మ దేవతకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత కి బుధవారం రాత్రి మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు,ఛైర్మెన్ వెంకటేశ్వర్లు, పూజారులు చంద్ర, గంగయ్య, రెడ్డిశేఖర్ లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో మంత్రి సోదరుడు కు స్వాగతం పలికారు. గంగమ్మ దేవతని దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మదన్, చెన్నకృష్ణ రెడి, తదితరులు పాల్గొన్నారు. ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ దేవత

మిగతా 2లో




## కస్తూరిబా విద్యాలయాలు
# మెరుగైన విద్యకు అడ్డగా మారాలి

**-విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి**

**-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీశంకర్**

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో మెరుగైన విద్యకు అడ్డాగా మారాలని, ఇప్పటికే మెరుగైన విద్య అందిస్తున్నామని కస్తూర్బా స్కూల్స్, కాలేజీల సమగ్ర శిక్ష తిరుపతి అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ గౌరీ శంకర్ అన్నారు. బుధవారం తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరులో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని జీసీడీవో పుష్పలత, సీఎంవోతో కలిసి తనిఖీ

మిగతా 2లో







# వై.వీ.యూ...లో రక్తదాన శిబిరం విజయవంతం

**-ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం జీవం పోస్తుంది.**

**-రక్తదాన శిబిర ప్రారంభకులు వై.వి.యు. వీసీ. డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్.**

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో వైవీయూ హెల్త్ సెంటర్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన రక్తదానం చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ ఆరోగ్య వంతులైన వారు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చున్నారు. ఎన్ఎస్ఎస్ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ"రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి" అనే నినాదాన్ని విస్తృతం చేయాలన్నారు. 46 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ బ్యాంక్ అందజేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ డాక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ భార్గవ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అప్పు చేయడంలో టిడిపి, వైకాపా దొందూ దొందే

**- రైతుల రుణభారంలో ఏపి అగ్రస్థానం**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడంలో వైకాపా, టీడీపీ కూటమి ది దొందూ దొందే అని మాజీ ఎంపీ డా.తులసిరెడ్డి అన్నారు. గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పుల కుప్ప చేసిందని, టిడిపి కూటమి విమర్శించిందన్నారు. అదేపని ప్రస్తుతం టిడిపి కూటమి చేస్తోందని మండిపడ్డారు. గడిచిన 20 నెలల్లో రూ.3.28 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. స్వల్ప కాలంలో ఇంత ఎక్కువ అప్పు ఏ రాష్ట్రం చేయలేదన్నారు. ఈ విషయంపై ఆస్కార్ అవార్డు ఇవ్వోచ్చని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. అలాగే రైతుల రుణభారంలో ఏపి అగ్రస్థానం ఉండడం శోచనీయం అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప, రుణాంధ్ర ప్రదేశ్ చేయవద్దని తులసిరెడ్డి సూచించారు.

# కస్తూరిబా విద్యాలయాలు మెరుగైన విద్యకు అడ్డగా మారాలి



**(మొదటి పేజీ తరువాయి)**చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలేజీలో జరిగిన సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలన్నారు. మండల ర్యాంక్ సాధించినవారికి 5వేలు బహుమతి ప్రదానం చేస్తామని ప్రకటించారు. మరోవైపు కాలేజీలో పనిచేస్తున్న టీచర్స్, నాన్ టీచింగ్ సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బాలికలకు కస్తూరిబా విద్యాలయాలు చదువులకు నిలయంగా మారాలని, ఇక్కడికి వచ్చే ప్రతి బాలిక భవిష్యత్తులో గొప్ప స్థితికి ఎదిగేలా ఇక్కడి సిబ్బంది వ్యవహరించాలని, ప్రభుత్వం ఏ మంచి ఉద్దేశంతో కస్తూరిబా బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసిందో ఆ మంచి ఉద్దేశం నెరవేరేలా, భవిష్యత్తులో బాలికల విద్యాలయాలలో కస్తూరిబా ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేయాలని, ప్రభుత్వం తరపున కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని, అలాగే ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బాలికలు కూడా మంచిగా చదువుకొని గొప్ప స్థితికి ఎదిగితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, ప్రతి ఒక్కరూ మహాత్మురాలు కస్తూరిబా గాంధీ పేరు కలిగిన విద్యాలయాల్లో చదువుకుంటూ క్రమ శిక్షణతో మెలిగి, మంచి విద్యను అలవరచుకొని భవిష్య త్తును బంగాం మయం చేసుకోవాలని సూచించారు.



# చిన్నారి హత్య కేసులో నిందితుడు ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి)**చెందారని,మహిళలకు బాలికలకు రక్షణ కల్పించడంలో పోలీసులు పూర్తి వైఫల్యం చెందారని నినాదాలు చేశారు.నిందితున్ని తమకు అప్పగించాలని అంతవరకు బాలిక మృతహాన్ని పోస్టుమార్టంకు అప్పగించమని భీష్మించారు.కుల మతాలకతీతంగా,తమ ఇంట్లో బిడ్డకు జరిగిన అన్యాయంగా భావించి ప్రతి ఒక్కరు రోడ్డుపైకి వచ్చి నిందితున్ని ఉరితీయాలని పెద్దఎత్తున డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో పోలీసులు అష్ట కష్టాలు పడి రుషిక ప్రియ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేశారు.ఇదిలా ఉండగా మంగళవారం పోలీసులకు పట్టబడ్డ నిందితుడు కులవర్ధన్ ను రక్షక్ వాహనంలో స్టేషన్ తరలించేలోపే తప్పించుకున్నాడని,ఈ క్రమంలో రెండు బృందాలుగా ఏర్పడిన పోలీసులు నిందితుడి కోసం గాలించగా బుధవారం చెరువులో శవమై తేలాడని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.దీంతో లెక్క సరిపోయిందని ప్రజలు సంబరాలు చేసుకున్నారు.మానవ మృగానికి సరైనశిక్ష పడిందని టపాకాయలు పేల్చి,సంబరాలు జరుపుకున్నారు.ఇలాంటి వారికి చావే శరణ్యం కావాలని,ఆడపిల్లల పట్ల క్రూరంగా వ్యవహరించేవారికి గుణపాఠం కావాలని,చెడు భావనతో ఆడపిల్లలను కన్నెత్తి చూసే సాహసం ఎవరూ చేయకూడదని పలువురు ప్రజలు ముక్తకంఠంతో తమ వాణిని వినిపించారు.

**అనాధ శవంలా కులవర్ధన్ మృతదేహం**

కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నప్పటికీ అతని మృతదేహం కోసం తల్లి కానీ,సోదరి కానీ,బంధువులెవ్వరూ రాలేదు.దీంతో కులవర్ధన్ మృతదేహం అనాధ శవంలా మార్చురీలోనే ఉండిపోయింది. సాయంత్రం వరకు వేచి చూసిన ముదివేడు పోలీసులు కురబలకోట 1 విఆర్ఓ సుశ్మిత వద్ద ఫిర్యాదు తీసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్సులో పెట్టి మార్చురీ గదిలోనే ఉంచారు.ఈ విషయమై పోలీసులు ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ ముందుకు రాకపోతే మున్సిపాలిటీ వారిచే అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు.

# జన జాతర గంగమ్మ దేవత జాతర

**(మొదటి పేజీ తరువాయి)**జాతరకు,లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో అశేష భక్తజన సందోహంతో జాతర ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. బుధవారం ప్రారంభమైన గంగమ్మ దేవత జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా గంగమ్మ దేవత జాతర జన జాతర గ మారింది. వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ దేవత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మ దేవత ను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ మొక్కుకున్నారు.

**ఊరూరా బోణాలుతో మొక్కులు చెల్లింపు**

కస్తూరిరాజుగారిపల్లె గ్రామం చాగలగుట్టపల్లె అమ్మవారిని పూజాది కార్యక్రమాల అనంతరం అర్ధరాత్రి సమయంలో ఆరుబయట ఉంచారు. సాంప్రదాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి జంతుబలులను సమర్పించారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ,రాయచోటి మురళి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు,నీళ్ల బాటిల్ లు పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. చాందిని ,కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు య ం ం వ త ం న ం ఉర్రూతలూగించాయి. ఈ సంవత్సరం రూ.300 దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాతలు కడప సూర్య ఆసుపత్రి వైద్యులు దీనకర్ రెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , మదన్మోహన్, ఆదిములం చంద్ర, శివశంకర్ రెడ్డి లు అభినందించారు. డి.ఎస్.పి కృష్ణమోహన్ ,లక్కిరెడ్డిపల్లె సిఐ కృష్ణంరాజు నాయక్ , లక్కిరెడ్డిపల్లె ఎస్సై డి. శోభ ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. ఎండలు తీవ్రత మొదలవడం తో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ట్యాంకర్లును ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. రెండు డ్రోన్, 20 సీసీ కెమెరాలు నిఘాలో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. మొక్కులు ఉన్నవారు అమ్మవారికి బోనాలు సమర్పించడంతోపాటు తలనీలాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# నందలూరు మండలంలో “బడా పేదలు”

(మొదటి పేజీ తరువాయి)**గతంలో అన్నమయ్య జిల్లా కేంద్రంలో ఉన్న ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకొని నందలూరు మండలంలో భారీగా ప్రభుత్వ భూములను పలువురు తమ కుటుంబ సభ్యుల పేరుతో కొల్లగొట్టేసారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి**

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పేదల కోసమే ప్రభుత్వం, పేదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం, భూమి లేని పేదలకు భూమిని అందిస్తామని ప్రభుత్వం అర్హులను ఎంపిక చేయమంటే కొంతమంది అధికారుల చేతివాటానికి పేదలకు కనీసం విలువ నీడ లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా గతంలో అన్నమయ్య జిల్లా ప్రస్తుత కడప జిల్లాలో ఉన్న నందలూరు మండలంలో బడా పేదలు ఎక్కువయ్యారు. బడా పేదలంటే మీరేదో పేదరికంలో కూలిపోయారని కాదు. కోట్ల రూపాయల ఆస్తులు ఉండి కూడా ప్రభుత్వ భూములను కాజేసి తమ పేరు మీద పెట్టుకొని పేదల లాగ డీకేటి భూములను కొల్ల కొట్టేశారు. ఒక్కొక్క వ్యక్తి పేరు మీద వారి కుటుంబ సభ్యుల పేరు మీద తక్కువలో తక్కువ వందల ఎకరాలు ఉండడం చూస్తుంటే మరి పేదలు అంటే మినిమం కోటీశ్వరులు అయి ఉంటేనే అధికారులను ప్రసన్నం చేసుకుంటూ రికార్డులు లేకపోయినా, తమకు సంబంధం లేకపోయినా, సబ్ డివిజన్ కాకపోయినా, ఎవరి ప్రమేయం లేకపోయినా క్రింది స్థాయి రెవిన్యూ అధికారుల ప్రమేయం లేకుండానే ఉన్నత స్థాయి అధికారుల వద్ద తమ పరపతిని ఉపయోగించుకుని అడ్డగోలుగా కొట్టేయొచ్చు అని మరోసారి నిరూపించే సంఘటనలే నందలూరు మండలంలో చోటుచేసుకున్నాయి. అధికారుల నిర్లక్ష్యానికి , కబ్జాదారుల ఆశకు ఒక నిరుపేద కుటుంబం కోల్పోవడమే కాకుండా భయంతో బతుకు జీవుడా అని భయపడుతూ బతికే పరిస్థితి ప్రస్తుతం నందలూరు మండలంలో చోటుచేసుకుంది.

**రికార్డు లేకుండానే ఫ్రీ హోల్డ్ ఎలా?**

గత ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ అంటూ డీకేటి భూములను 20 సంవత్సరాలు క్రితం పట్టా పొంది అనుభవంలో ఉన్న వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఒక వెసులుబాటును కల్పించింది. అయితే ఈ అవకాశాన్ని మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెడితే ఇదే పథకాన్ని అడ్డం పెట్టుకొని ఎటువంటి హక్కు లేని భూములను కూడా అప్పనంగా ఫ్రీ హోల్డ్ లోకి తీసుకువచ్చి అధికారులకు కావలసింది ఇచ్చి కొంతమంది బడా పేదలు భారీగానే ప్రభుత్వ భూములను తన పేరు మీద నందలూరు మండలంలో మార్చేసుకున్నారని విమర్శలు వస్తున్నాయి. మరి ఇలా ఫ్రీ హోల్డ్ ఇచ్చిన భూములు కనీసం ప్రభుత్వం పట్టా ఇచ్చినట్లు గాని, రికార్డులో ఉన్నట్టు కానీ, సబ్ డివిజన్ చేసినట్లు కానీ ఎటువంటి రికార్డులు లేకపోయినా మరి ఎలా ఫ్రీ హోల్డ్ అయ్యాయో తెలుసుకుంటే మాత్రం కొందరి అధికారుల పనితీరు, నిర్లక్ష్యం, ధన దాహం కొట్టు వచ్చినట్లు కనిపిస్తుందనీ పలువురు తెలియజేస్తున్నారు.

**ఒక్క కుటుంబం ఇన్ని ప్రభుత్వ భూములా**

నందలూరు మండలంలో కొంతమంది నాయకుల ముసుగులో వారి కుటుంబ సభ్యుల పేరుట ఒక్కొక్క కుటుంబానికి దాదాపు వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు కాజేశారు అనే విమర్శలు వస్తున్నాయి. అసలు అధికారులకు కూడా రికార్డుల్లో లేని భూముల్లో పెద్దలు బాగా వేసి భారీగానే ప్రభుత్వ భూములు కొల్లగొట్టి పెద్దపెద్ద ఎస్టేట్లు నిర్మించుకుని బహిరంగంగానే తమ కబ్జా సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారని, పేదలకు మాత్రం రెండు సెంట్లు స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు కూడా హక్కు లేదని, వారి దౌర్జన్యాలకు , కబ్జాలకే చాలామంది కొమ్ముకాస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒక తెలుగుదేశం కార్యకర్త కట్టుకున్న ఇంటిని తమ భూమి అంటూ కొందరు వచ్చి కూల్చివేయడం చూస్తుంటే పరిస్థితి ఎలా ఉందో ఇస్తే అర్థం చేసుకోవచ్చు. త్వరలో పూర్తి ఆధారాలతో ఒక్కొక్క కుటుంబ సభ్యుల పేర్లతో ఎంతెంత భూములు ఉన్నాయో సాక్షాదారాలతో సహా నిరూపిస్తామని పలువురు పేదలు తెలియజేస్తున్నారు.

## సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బందికి సహకరించండి

### - ఎంపీడీవో సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో మీ ఇంటి దగ్గరికి వస్తున్న సచివాలయ సిబ్బందికి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ 1.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే. సచివాలయ సిబ్బంది (స్వర్ణ గ్రామ) సర్వే కొరకు మీ ఇంటి దగ్గరకు వచినప్పుడు సిబ్బంది అడిగిన అన్నిరకాల డాకుమెంటేషన్ లు(ఆధారాలు) ఇచ్చి సిబ్బంది కి సహకరించి నాణ్యమైన సర్వే చేయించుకుంటే రాబోయే రోజులలో సంక్షేమ పథకాలు కుటుబానికి అందుబాటులోకి వస్తాయని,కాబట్టి అందరూ కుటుంబ యజమానులు సహకరించమని కోరడమైనది. 2.స్వచ్ఛ రథం అన్ని గ్రామాలకు షెడ్యుల్ ప్రకారం వస్తుంది. ప్రజలు అందరూ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇచ్చి వారు కోరిన సరుకులు తీసుకుని పరిసరాలను శు భ్రంగా వుంచడంలో సహకరించమని కోరడమైనది. అందువల్ల రోగాలు రాకుండా నివారించిన వారము అవుతామని కోరడమైనది. 3.లిఇంటి పన్నులు చెల్లింపు.లి అందరూ ప్రజలు ఇంటి పన్నులు ఆన్ లైన్ ద్వారా చెల్లించి రసీదులు పొందవలసిందిగా కోరడమైనది. తద్వారా గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు కు ఉపయోగపడుతుంది అని ఆయన తెలిపారు.

## ఎన్జీఓ రాష్ట్ర నాయకులకు ఘన సన్మానం



**కడప టౌన్,మేజర్ న్యూస్:** ఏపి ఎన్జీఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర జేఏసీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి డి. వి. రమణ డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఎన్నుకున్నందుకు గాను వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షులు,జేఏసీ ఛైర్మెన్ బి. శ్రీనివాసులు వారిని బుధవారం విజయవాడలోని ఎన్జీఓ హోంలో గజ మాలతో సత్కరించారు.అలాగే శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమమంలో కడప జిల్లా ఏపి ఎన్జీఓస్ అసోషియేషన్ జిల్లా కోశాధికారి టి.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి. పద్మనాభ రావు, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జె. రామసుబ్బయ్య, జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘము అధ్యక్షులు బి. కాటమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్లలో సాయిరాం కాలేజీ లో ఫేర్వెల్ వేడుకల్లో వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,పోరుమామిళ్ల ఎస్సై హనుమంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అనేది చాలా కీలకమైనది అని, ఈ దశలో కస్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుంది అన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ముందు నుండి ఒక ప్రణాళిక ద్వారా చదువుకోవాలన్నారు.మొబైల్ ఫోన్ ని అవసరం అయిన అంశాలకు వాడుకోవాలని చెడుకు ఉపయోగించకూడదన్నారు. విద్యార్థులందరూ కస్టపడి చదివి కళాశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ , ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కరెస్పాండంట్ కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 20 వేలు నగదు, 8 తులాలు బంగారు చోరీ



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం చత్ర పతి శివాజీ నగర్ లో నీ ఓ ఇంటిలో చోరీ జరిగింది.మూలి శ్రీనివాసులు రెడ్డి అనే కుటుంబం ఇంటికి తాళం వేసి తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఊరెళ్ళిన సమయంలో చోరీ జరిగింది.ఈ చోరీలో 20 వేలు నగదు,8 తులాలు బంగారు చోరీ జరిగింది.పోలీస్ జాగిలాలు క్లూస్ టీం తో రాజంపేట పట్టణ పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.పట్టణవాసులు వరుస చోరీలతో బెంబేలెత్తుతున్నారు.





## ఘనంగా దీన్నే పాటి గంగమ్మ జాతర

**-గంగమ్మ జాతరలో ప్రత్యేక పూజలు చేసిన కడప ఎంపీ**
**-బండలాగు పోటీలను ప్రారంభించిన ఎంపీ**



**పులివెందుల, మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామ సమీపంలో వెలసియున్న దిన్నపాటి గంగమ్మ జాతర బుధవారం అత్యంత వైభవోపేతంగా గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున భక్తాదులు పుణ్య స్థానాలు ఆచరించి గంగమ్మకు నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు తమ కోరికలను తీర్చుకున్నారు. జాతర సందర్భంగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి లు గంగమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభముతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగమ్మ ఆలయ ప్రాచుర్యాన్ని ఎంపీకి వివరించారు. అనంతరం ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు ఎంపీ ని దుశ్యాలువతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం వృషభ రాజులచే ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను ఎంపీ ప్రారంభించారు. దీన్నేపాటి గంగమ్మ జాతర సందర్భంగా అటు అనంతపురం, ఇటు కడప జిల్లా నుంచి ఎద్దుల పోటీలలో భక్తాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమ వారి పల్లె రమేష్ నాయుడు వెంకటాపురం కౌన్సిలర్ విజయ్ నాయుడు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ రాష్ట్ర నూర్ భాషా సంగం మాజీ అధ్యక్షుడు ఓతూరు రసూల్ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి సుంకర రవికుమార్ కుటుంబ సభ్యులు పులివెందుల పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు కార్తీక్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఆదిరెడ్డి సుంకర గంగాధర రాంబాబు పాల్గొన్నారు అలాగే భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## కూల్చిన వారాహి నవగ్రహాల మండపం ఎప్పుడు పునర్నిర్మిస్తారు?

**- ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా**



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న వారాహి ఆలయంలోని నవగ్రహా మండపంను అధికారులు అకస్మాత్తుగా కూల్చివేయడం హిందూ సమాజాన్ని తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ నిర్ణయంపై భక్తులు, స్థానిక సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళనలు, ధర్నాలు నిర్వహించడంతో అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించి, మండపాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలులోకి రాలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా బుధవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఎవరు ఏమి హామీ ఇచ్చారు? పునర్నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుంది? ప్రస్తుతం ఏ పనులు జరుగుతున్నాయి? అనే అంశాలపై పూర్తి వివరాలు సేకరించారు. కానీ వాస్తవానికి అక్కడ ఎలాంటి పనులు కొనసాగడం లేదని ఆయన స్పష్టంగా గుర్తించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్న నాయకులు, పార్టీల వైఖరిని తీవ్రంగా ఖండించారు. తాము హిందూ పరిరక్షకులమని చెప్పుకునే కూటమి ప్రభుత్వం, బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు, హిందువుల భావాలను నిజంగా కాపాడుతున్నారా? ఆలయాల పరిరక్షణ ఎక్కడుంది? అని ప్రశ్నించారు. అది ఆలయం అయినా, మసీదు అయినా, చర్చ్ అయినా, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు సంబంధించిన ప్రదేశాల విషయంలో అధికారులు, రాజకీయ నాయకులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతగా వ్యవహరించాలి అని ఇర్ఫాన్ బాషా పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం "సమస్య మేమే పరిష్కారం మేమే" అన్నట్టుగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయాలతో లక్షలాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరించారు. నవగ్రహ మండపం పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ ఆలయ నిర్వాహకులతో, భక్తులతో కలిసి నిలబడుతుందని, ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా వ్యవహరించండి భక్తులు, ప్రజల మనోభావాలను గౌరవించండి అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ ఎల్లయ్య, మైనారిటీ నాయకులు మౌలాలి, గౌస్, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తీర్ణత శాతం పెంపుపై దృష్టిసారించండి

**-మూలవంక ఉర్దూ జెడ్పీహెచ్ఎస్‌లో డీఎల్డీఓ మైతేలి సూచనలు**

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని జిల్లా పరిషత్ మూలవంక ఉర్దూ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఎల్డీఓ మైతేలి హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి భాగంగా ఆటస్థలాన్ని చదును చేసే కార్యక్రమం చేపడతామని, అందుకు తగిన సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఎండీ మునీమ్ ఆటస్థలానికి సంబంధించిన వివరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు ఎర్షాద్, ఖదీర్, షీలా, రాజు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంజనీర్ అన్నా నాయక్ కూడా హాజరై తమ సహకారం అందిస్తామని తెలిపారు.



# తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు

## సీఈవో రవి కుమార్ నాయుడు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి నిధుల సమస్య లేదని యుద్ధ ప్రాతిపదికన పరిష్కార చర్యలుచేపట్టాలని జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు సూచించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయంలో డి ఎల్ డి ఓ అమర్నాథ్ రెడ్డితో కలిసి అధికారులతో సమీక్షించారు. తంబళ్లపల్లె మోడల్ స్కూల్ లో చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై సంతృప్తి చెంది అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అదేవిధంగా తంబళ్లపల్లెలో ఓవర్ హెడ్ ట్యాంక్, మల్లయ్య కొండపై మరుగుదొడ్ల నిర్మాణాలు, తంబళ్లపల్లె మండల కేంద్రంలో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆర్డబ్ల్యూఎస్ వినోద్ కుమార్ కు సూచించారు. మండలంలో తాగునీటి పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పర్యటన చేసి ప్రజలకు అవసరమైన పనులను వెంటనే చేపట్టాలన్నారు. జల జీవన్ మిషన్ పనుల నిర్వహణలో అధికారులు కీలక పాత్ర పోషించి భవిష్యత్తులో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్, మండల అభివృద్ధి నిధులు, పంచాయితీ నిధులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులు చేయడంలో రాజీ పడొద్ద న్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా,డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్, ఏఈఈ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ఎగువపల్లిలో మహాధన్ ఆధ్వర్యంలో అరటి రైతులకు అవగాహన సదస్సు

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో మహాధన్ ఫర్టిలైజర్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరటి పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ మౌనిక హాజరై రైతులకు పంట సంరక్షణపై పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరటి పంటలో ఎక్కువగా కనిపించే సిగటోక ఆకుమచ్చ తెగులు గురించి వివరించారు. ఈ తెగులు వల్ల దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని, సరైన సమయంలో తగిన మందులు పిచికారీ చేస్తే నివారణ సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. అలాగే అరటిలో ఎక్కువగా వచ్చే ఏరుకుల్లు తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. పంటలో పోషకాహార నిర్వహణ, నీటి నియంత్రణ, శాస్త్రీయ విధానాలపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రాయలసీమ మహాధన్ ఎగ్జిక్యూటివ్ వెంకట్రావు మాట్లాడుతూ మహాధన్ కంపెనీ రైతులకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్నదని ఆయన తెలిపారు. మహాధన్ ఉత్పత్తులు అరటి, టమోటా, మిర్చి, వేరుశనగ తదితర పంటలకు ఎంతో ప్రయోజనకరంగా పనిచేస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో రైతులకు మరింత సహాయపడే కొత్త ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు జనార్ధన్, రాఘవేంద్ర, అహమ్మద్, గంగాధర్ తదితరులు తమ తమ విభాగాల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు, సాంకేతిక సహకారం



గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఫర్టిలైజర్స్‌కు చెందిన మనోహర్, మహాధన్ సంస్థ ప్రతినిధులు ఏసుదాసు, అశోక్, హర్ష తదితరులు పాల్గొన్నారు. ఎగువపల్లి గ్రామానికి చెందిన అనేక మంది రైతులు హాజరై శాస్త్రీయ పద్ధతులపై సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. రైతులకు ఉపయోగకరమైన సాంకేతిక సూచనలు అందించడంతో ఈ అవగాహన సదస్సు విజయవంతమైంది.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం 89 యూనిట్ల రక్త సేకరణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు లోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మరియు కడప రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 89 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సేకరించిన ప్రతి యూనిట్ రక్తం కనీసం 3 మంది ప్రాణాలను రక్షించగలదు. అందువల్ల ఈ శిబిరం




ద్వారా సుమారు 267 మంది ప్రాణాలు రక్షించబడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి కాలేజ్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇందిర శిబిరాన్ని సమన్వయం చేసి విజయ వంతం చేశారు. డాక్టర్ జాన్, డాక్టర్ వంశీ కాలేజీకి చెందిన బోధనా, బోధనేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనితమ సహకారం అందించారు. ఈరక్తదాన శిబిరం ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, సామాజిక బాధ్యత పెంపొందించబడింది. భవి ష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్ సంకల్పించింది.

# తవాస్మి హిందీ సంచిక ఆవిష్కరించిన తెలంగాణ గవర్నర్ జిష్ణు వర్మ

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బుధవారం తెలంగాణ రాజ్ భవన్‌లో తవాస్మి హిందీ సంచికను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తవాస్మి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా తవాస్మి రచయిత శ్రీరామ చక్రధర్ మాట్లాడుతూ గ్రంథాన్ని హిందీలోకి అనువదించిన శ్రీ స్వామి ఉరుక్రమానందకి, భాషా సరళీకరణలో సహకరించిన పి. శివ మునెమ్మ కి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి బృహత్ గ్రంథాన్ని అద్భుతంగా డిజైన్ చేసి, ప్రింటింగ్ దశ వరకు తీసుకువచ్చిన



తవాస్మి సభ్యులు శారద దీప్తికి, జాహ్నవి రెడ్డికి, అలాగే ఈ ఆవిష్కరణ విజయవంతం కావడానికి సహకరించిన రితిక చక్రవర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. గవర్నర్ తవాస్మిని నేటి యువతకు అత్యంత అవసరమైన విలువల ఆధారిత విద్యా కార్యక్రమంగాఅభివర్ణించి, ఈవిలువలు దేశవ్యాప్తంగా పాఠశాల విద్యలో భాగం కావాలని తన ఆకాంక్షనువ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణతో తవాస్మి ఇప్పుడు ఇంగ్లీష్, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. రామా యణంలోని శాశ్వత విలువలను భావితరాలకు చేరవేయాలనే తవాస్మి ప్రయత్నంలో ఇది ఒక గొప్ప ముందడుగు. రామాయణంలోని జీవన విలువలను ప్రతి విద్యార్థికి, ప్రతి కుటుంబానికి, ప్రతి సమాజానికి చేరవేయాలనేఈయాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని తవాస్మి బృందం ఆకాంక్షించింది.

# డీడీసీ బ్యాంక్ చైర్మన్‌ని కలిసిన బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి

**బద్వేల్ మేజర్ న్యూస్ :** కడప జిల్లాడీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నివాసంలో బుధవారం కడప జిల్లా బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి పూల బుకే అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి బిజెపికిసా న్ మోర్చా అధ్యక్షుడు అశోక్ రెడ్డి ప్రస్తుతం కడప జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు సందర్భంగా తెలిపారు. డిసిసి బ్యాంక్ తరపునరైతులకు బ్యాంకింగ్ సౌకర్యాలు సులభతరం చేయడం, పంట రుణాల మంజూరు వేగవంతం చేయడం, అలాగే ఆర్థిక సహాయం అందించే విధానాలపై పరస్పర అభిప్రాయాలు పంచుకున్నారు. రైతుల అభ్యున్నతికి బ్యాంక్ వర్గాలు సహకరించాలని డీసీసీ చైర్మన్‌ని కిసాన్ మోర్చా నాయకులు కోరారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగినట్లు, చైర్మన్ కూడా సమస్యల మీద సానుకూలంగా స్పందించి



నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పార్టీలకతీతంగా కలిసికట్టుగా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేలా కృషి చేయాలని పరస్పరం నిర్ణయించుకున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈయన వెంట బిజెపి నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైవీయూలో మహిళలకు క్రీడా పోటీలు

## – ప్రారంభించిన ఆచార్య పి.పద్మ,కే రామ సుబ్బారెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయ, కళాశాల 21వ, ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం వేమన క్రీడా మైదానంలో క్రీడలను విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ , వ్యాయామ విద్య క్రీడా శాస్త్రాల విభాగాధిపతి డా. కె.రామ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో విద్యార్థినిలు పరిశోధక విద్యార్థులు, బోధన ,బోధనేతర మహిళా సిబ్బంది పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో టీచింగ్ మహిళల విభాగంలో ఆచార్య రమాదేవి జట్టు, బోధనేతర సిబ్బంది విభాగంలో లలిత జట్టు, పరిశోధక విద్యార్థినులు విభాగంలో సీనియర్ జట్టు, పరిశోధక విద్యార్థులు విభాగంలో లెజెంగ్ జట్లు విజయాలు సాధించాయి. ఈ క్రీడలు మరో మూడు రోజుల పాటు వేమన క్రీడా మైదానంలో అట్టహాసంగా జరగబోతున్నాయని డైరెక్టర్ తెలిపారు.

# అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నాయుని బాలాజీ



**చిట్వేల్, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేలికి చెందిన సీనియర్ న్యాయవాది, నాయుని బాలాజీకి రాజంపేట మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గాప్రభుత్వంనియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నియామక పత్రాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా అందజేశారని నూతనంగా బాధ్యతలు తీసుకున్న న్యాయవాది న్యాయని బాలాజీ ,వెల్లడించారు. బుధవారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానానికి జిల్లా కలెక్టర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు అందిన ఈ బాధ్యతలను ప్రజలకు సేవలందించే విషయంలో న్యాయం పక్షాన నిలిచి నా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# కుల్లాయప్ప కుటుంబ సభ్యులను పరామర్శించిన కడప ఎంపీ

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎం కుటుంబానికి ఆప్తుడు కుల్లాయప్ప ఈనెల 13వ తేదీ గుండెపోటుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డిలు బుధవారం పాత బస్టాండ్ సమీపంలోని పాత రవీంద్రనాథ్ పాఠశాల ఎదురుగా ఉన్న తమ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను అధైర్య పడవద్దని కుల్లాయప్ప మా కుటుంబానికి చాలా ఆప్తుడని ఆయన కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అనంతరం కుల్లాయప్ప కుమారుడు కుమార్తె అల్లుడు బంధువులను ఆయన పరామర్శించారు. కుల్లాయప్ప మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ నూర్ భాషా సంఘం వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు ఓతురు రసూల్ పులివెందుల పట్టణ వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రమౌళి, మురళి బాబావలి, బాబయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నైపుణ్యాల పెంపుకు టైలరింగ్ శిక్షణా కార్యక్రమం విజయవంతం

### 100 మంది విద్యార్థినులకు సర్టిఫికెట్లు – ప్రిన్సిపాల్ డా. వి. సలీం భాష అభినందనలు



**కడప మేజర్‌న్యూస్** : ఎస్ కెఆర్ ఎస్ కె ఆర్ మహిళా ప్రభుత్వ కళాశాల (అటానమస్) మరియు వైయస్సార్ డిగ్రీ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల స్కిల్ ట్రైనింగ్ ఆన్ టైలరింగ్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం బుధవారం కళాశాల సెమినార్ హాల్‌లో ఘనంగా జరిగింది, 03-01-2026 నుండి 18-02-2026 వరకు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్యక్రమానికి అవసరమైన టైలరింగ్ సామాగ్రి మరియు సౌకర్యాలను సమకూర్చి విద్యార్థినుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు, టైలరింగ్ మెలకువలనుఆచరణాత్మకంగానేర్చుకోవడంద్వారా విద్యార్థినులు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయగలరని పేర్కొన్నారు, ఈ శిక్షణా కార్యక్ర మంలో 100 మంది విద్యార్థినులు పాల్గొని వివిధ మోడళ్లలో డ్రెస్సులు తయారు చేశారు, కార్యక్ర మంలో ఏర్పాటు చేసిన డ్రెస్ గ్యాలరీని పరిశీలి ంచిన అతిథులు విద్యార్థినుల ప్రతిభను అభినందించారు, వేంపల్లి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర, గణాంక శాస్త్ర లెక్చరర్ డాక్టర్ కె. సతీష్, కోఆర్డినేటర్ పి.ఎం. ఉష, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ వేంపల్లిప్రతినిధులుకార్యక్రమంలో పాల్గొ న్నారు. ప్రముఖ బుటిక్ టైలరింగ్ నిపుణులు రిసోర్స్ పర్సన్‌లుగా హాజరై టైలరింగ్‌కు సంబంధించిన ప్రాథమిక మరియు ఉన్నత స్థాయి నైపుణ్యాలను, కాస్ట్యూమ్స్ తయారీకి అవసరమైన మెలకువలను విద్యార్థినులకు వివరించారు, ఈ శిక్షణ తమ జీవితంలో అదనపు నైపుణ్యంగా ఉపయోగపడుతుందని విద్యార్థినులు తమ అనుభూతులను పంచుకున్నారు, కార్యక్ర మంలో ఐక్యుఏసి కోఆరినేటర్ డాక్టర్ సి.వి. కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ పి. గురివిరెడ్డి,ఉమెన్‌ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ నాగరత్నమ్మ, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. గురు మోహన్ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు..

# ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో స్టేట్ చైర్మన్ (అడ్మిన్ ) మద్దెల.సురేష్ బాబు నేషనల్ చైర్మన్ డా.సాయి రమేష్ సూచన మేరకు తన టీం తో వెళ్లి నిర్మల కాలేజీ స్టూడెంట్స్ కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తన సొంత అవసరాలకోసం ఏదైనా వస్తువును, సేవలను కొనుక్కొని ఉపయోగించు కొనే వ్యక్తిని వినియోగదారుడు అంటారని తెలిపారు. వినియోయాదారుల హక్కుల రక్షణ చట్టం 1986 ప్రకారం ప్రతి వినియోగదారునుకి కొన్ని హక్కులు వుంటాయన్నారు. అందులో భద్రత హక్కు,సమాచారం పొందే హక్కు,ఎంపికచేసుకొనే హక్కు,వినబడే హక్కు, పరిహారం పొందే హక్కు,వినియోగదారుల విద్యా హక్కు ఉంటాయన్నారు.హక్కుల గురించి వివరిస్తూ హక్కులే కాదు మనకు కొన్ని బాధ్యతలు కూడా వున్నాయి. బాధ్యతల గురించి కూడా తెలుసుకోవాలని అవి..చట్టాలను తెలుసుకోవాలి,సరైన బిల్లులు తీసుకోవాలి,చలామణి తేదీని చూసుకోవాలి,నకిలీ వస్తువులను నిర్ధారించుకోవాలి, ప్రచారం చేయాలి,ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.కన్స్యూమర్ ఫోరమ్ లో నష్టపరిహారంపైకేసులు ఎలా వేయాలి అన్నదానిపై వివరించి చెప్పారు. ఈ కార్యక్రమం లో నిర్మల ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపల్ డా.మోహన్, స్టాఫ్, ఎన్.సి.ఆర్.సి.కడపజిల్లావైస్ చైర్మన్ ఉమామహేశ్వర్ రావు, కోట. సుబ్బారావు, సెక్రటరీ మీడియా రాధాకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యాలను సాధించుటకు దృఢసాధన అవసరం

### డిప్యూటీ తహసీల్దార్ శ్రీమతి కెజియా



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** :
పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో, గుంతకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సౌజన్యంతో, పియమ్ ఉషా పథకం క్రింద విద్యార్థుల ప్రయోజనార్థం“సాయిల్ టెస్టింగ్ అండ్ అనాలసిస్ వర్క్ షాప్“ రెండో రోజు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోరుమామిళ్ళ డిప్యూటీ తహసీల్దార్ శ్రీమతి కెజియా హాజరై విద్యార్థులకు భవితకై దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమానికి మరో అతిథిగా ఎరిస్ ఆగ్రో ఏరియా మేనేజరు కిశోర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు భూసార పరీక్షల ప్రాధాన్యత, మరియు భూసార పరీక్షల వలన ఉపయోగాలు, భవిషత్తు అవకాశాలు గురించి వివరించి, కళాశాల చుట్టూపక్కల ఉన్న భూసార పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వారిని ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అధ్యాపకులు డాక్టర్ సులోచన,శోభన్ బాబు,డాక్టర్ సబిత, పర్వీన్, ,యంబడి ఈశ్వరయ్య మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

- ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి సూచనలు
- కళాశాలలో ఎంట్రెప్రెన్యూర్షిప్ అవేర్నెస్ క్యాంపు వర్క్ షాప్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :**
పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారంనుంచి రెండు రోజుల ఎంట్రెప్రెన్యూర్షిప్ అవేర్నెస్ క్యాంపు వర్క్ షాప్ ఏర్పాటు చేశారు. సీఎస్ఈ (ఎఐ) విభాగం మరియు,ఈడి సెల్ ఆధ్వర్యంలో ఈ వర్క్ షాప్ నిర్వహించ బడింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో బీటెక్ విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని కాలేజీలో ఇన్నోవేషన్ అండ్ రీసెర్చికి ప్రాధాన్యత తెస్తున్నామని ఈడి సెల్ మరియు సీఎస్ఈ (ఎఐ) విభాగం స్టార్ టాప్ కల్చర్‌ని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ ,ప్రాజెక్టులు రియల్ టైం ప్రాబ్లం సాల్వ్ కొరకు దృష్టి పెట్టాలని సూచిం చారు.ఎంఎస్ఎంఈ మరియు ఇండస్ట్రీ ఎక్స్పర్ట్స్ తో అనుబంధం కలిగి ఉండడం వల్ల విద్యార్థులకు అవకాశాలు పెరుగుతాయని వివరించారు.గౌరవ అతిథి కె.వి.ఎస్ కళ్యాణ్ కుమార్ (సీఐటీడీ హైదరాబాద్ ఎక్స్టెన్షన్ సెంటర్ కోలార్) స్టార్టప్ల ప్రాముఖ్యతను భారతదేశంలో ఎంఎస్ఎంఈల పాత్రను వివరించారు.ఎంట్రప్రెన్యూర్షిప్ అవకా శాలు, సవాళు ,ప్రభుత్వ పథకాల గురించి, విద్యా ర్థులు సొంత వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు.మార్కెట్ రీసెర్చ్ ,ఫైనాన్షియల్ ప్లానింగ్,ఎంఎస్ఎంఈల నుండి స్టార్టర్లకు లభించే గ్రాంట్లు మరియు ట్యాక్స్ బెనిఫిట్ వివరాలు తెలియజేశారు.అరుణ్ సింగ్ (ఇంకుబేషన్ మేనేజర్,క్యాంబియర్ ఇంక్యుబేటర్, బెంగుళూరు)ఇంక్యుబేషన్‌సెంటర్ల పాత్ర స్టార్టర్లకు అవి అందించే సహాయం వివరించారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మాట్లాడుతూ మమ్మీఎంట్రెప్రేనేర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రాం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ,సీఎస్ఈ (ఎఐ), ఈసీఈ,సివిల్ విభాగాల నుండి విద్యార్థులు ఈ ఇంట్రాక్టివ్ సెషన్స్ నందు చురుగ్గా పాల్గొన్నారు.




# పూర్ణాహుతితో ముగిసిన ఉత్సవాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** ఐదు రోజులుగా జరుగుతున్న శివరాత్రి మహోత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి. మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామి ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పూర్ణాహుతి నిర్వహించి వసంతాలను పంచిపెట్టారు. తమ ఇళ్లలో వసంతాలు చల్లుకుంటే మంచి జరుగుతుందని బ్రహ్మంగారి భక్తులు గ్రామస్తుల నమ్మకం. ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరించిన అధికారులు పోలీసులు ప్రజలకు మఠం తరుపున మేనేజర్ ఈశ్వర చారి ధన్యవాదాలు తెలిపారు.



# పీఎం శ్రీ పథకం అమలుపై ఆరా

### వెల్లాలపాఠశాలను సందర్శించిన డీఈవో



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ పాఠశాలల) పథకం కింద ఎంపికైన వెల్లాల బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారిశంషుద్దీన్ పరిశీలించారు ఈ పథకం అమలుపై ఆరా తీశారు పాఠశాల ప్రిన్సిపల్ తులశమ్మ ఉపాధ్యాయుని బృందంతో చర్చించారు ఈ నెల ఈ పథకం అమలుపై కేంద్ర బృందం సిద్ధార్థ జైన్ ఆధ్వర్యంలోని బృందం పరిశీలనకు రానున్నట్లు డిఈవో తెలిపారు ఆ మేరకు ముందస్తుగా గురుకుల పాఠశాలను సందర్శించి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏ ఎం ఓ విజయభాస్కర్ మండల విద్యాశాఖ అధికారులు ప్రసాదు,రామస్వామి రెడ్డి పాల్గొన్నారు

# లక్కిరెడ్డిపల్లిలో పోలింగ్ బూతులు పరిశీలన

### టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నాగ మునిరెడ్డి

**సిద్ధపటం ,మేజర్‌న్యూస్;** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండలంలోని పోలింగ్ బూత్‌లు 19, 20లను ప్రత్యేకంగా పరిశీలించారు.రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి, మణి, పవన్, మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్, బూత్ కన్వీనర్లు బూత్ 19కు దండే చంద్ర, బూత్ 20కు దండే శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాఆయాబూత్‌లలోమెజారిటీరావడానికికారణాలు,స్థానిక పరిస్థితులు, అంశాలను సమగ్రంగా సమీక్షించారు.కార్యకర్తలతో సమావేశమై అభిప్రాయాలుసేకరించారు.పరిశీలనఅనంతరం సమగ్రనివేదికను తెలుగుదేశం జాతీయఅధ్యక్షులు ముఖ్యమంత్రికిపార్టీకార్యాలయానికి అందజేసినట్లు తెలిపారు.



# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్;** మీకోసం మేమున్నాం' మరియు గో సేవక సంగ్ గ్రూప్ సభ్యులు, ఈ రోజు అనంతంపల్లెలో మండల్ పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం (వాటర్ ప్యూరిఫైయర్)ను బహూకరించారు. విద్యార్థుల ఏ అవసరాలైనా పూరించడానికి గ్రూప్ సిద్ధంగా ఉందని,ఇలాంటి సేవాకార్యక్రమాలనుకొనసాగిస్తామనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు మనోహర్ రెడ్డి, కంబాల శ్రీనివాసులు ,నందలూరు తిమ్మారెడ్డి, కవేటి చంద్ర మరియు ఇతరులు పాల్గొన్నారు.

# నేడు గుండె సంబంధిత వైద్యులు రాక

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి నేడు గురువారం వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్‌కి చెందిన ప్రముఖ వైద్యనిపుణులు గుండెసంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు డాక్టర్‌అందుబాటులోఉండనున్నట్లుతెలిపారు. మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# అర్బన్ సీఐ రామకృష్ణని కలిసిన టిడిపి జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌కి నూతనముగా పదవీ బాధ్యతలు చేపట్టిన అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణను బుధవారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ నందు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష మర్యాదపూర్వక కలిసి శాలవతో సత్కరించారు. అనంతరం బద్వేల్ పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలు అదేవిధంగా వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలబెట్టడం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వాటిపై దృష్టి సారించి బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ కోరారు. ఆయన స్పందించి త్వరలో ప్రణాళిక బద్ధంగా బద్వేల్ పట్టణంలో వాహనదారులు ఎలాంటి ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు వాహనదారుడు ఇబ్బందులకు కాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# అనాథవృద్ధులకు అన్నదానం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. బుధవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎంపీ సిఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన ఎంపి సిఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలను అనాథల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే గత 28 ఏళ్ల నుంచి నిస్వార్థంగా అనాథలకు అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య ని ఘనంగా సత్కరించారు. అనాథల పట్ల సేవగుణం కలిగి ఉండాలని, వీరికి అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కార్యక్రమంలోబిజెపినాయకులు పాల్గొన్నారు.



# మేము మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి వెంటే ఉంటాం : ముస్లిం మైనార్టీ నాయకులు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మేము వీర శివారెడ్డి వెంటే ఉంటామని పెండ్లిమర్రి మండలం నందిమండలం గ్రామానికి చెందిన ఖాదర్ భాషా, ముబారక్, అల్లీషేర్, షబీబుల్లా, ఇమ్రాన్, సుభాన్ తదితర మైనారిటీ నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ సుమారు 15ఏళ్ళ తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం చాలా సంతోషంగా ఉందని బిజెపి పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తాము ఎల్లప్పుడూ వీరశివారెడ్డి వెంటే ఉంటామని తిరిగి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. వీర శివారెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో బడుగు బలహీన వర్గాల కు అండగా నిలబడారన్నారు ఆయన ఎప్పుడు వెళ్లిన ప్రేమగా ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటాడని అలాంటి వ్యక్తి మళ్ళీ తిరిగి రాజకీయాల్లోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేసి నియోజకవర్గంలో వీర శివారెడ్డి మంచి నాయకుడిగా గుర్తింపు పొందాడని ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో వీరపునాయునిపల్లె మాజీ ఎంపీపీపద్మలతాసురేష్ కుమార్ రెడ్డి, ఆర్వీఎన్ఆర్, మోహన్‌రెడ్డి, ఏవీ.రమణ,శివారెడ్డి, కొప్పోలి వీరారెడ్డి,మాజీ ఎంపీటీసి వెంకటసుబ్బారెడ్డి, యువ నాయకుడు కోగటం మహేష్ రెడ్డి, రెడ్డి శేఖర్, పెద్దచెప్పలిఅయ్యవారు రెడ్డి, చిన్నచెప్పలి రాజారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పిచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థుల గళం



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల నందు డ్రగ్స్ వ్యసనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో "డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు", "ఒక్క క్షణం మత్తు జీవితం చిత్తు" వంటి నినాదాలతో హెచ్‌డి సి కాలనీలో విస్తృత ప్రచారం చేపట్టారుసుమారు వందమంది విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. డ్రగ్స్ మహమ్మారి నుండి యువత దూరంగా ఉండాలని, మత్తుపదార్థాలు జీవితాలను నాశనం చేస్తాయని అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ కాలనీ అంతటా ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు మాట్లాడుతూ, డ్రగ్స్ అలవాటు వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం మరియు సమాజానికి కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. మండల సిఆర్ఎంటి ధర్మేంద్ర గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి స్నేహిత వాతావరణంలో చదువుపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం మోడల్ స్కూల్ లీల శ్రీహరి నవీన్ కుమార్ ఐ, మోహన్ మురళి సుధాకర్మునిరత్నంమోహన బాలనాగిరెడ్డి మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నీలకంఠ రావు గంగా చైతన్య తదితరులు పాల్గొన్నారు

# రైతుల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషి ప్రశంసనీయం

అగ్రహార సహకార సంఘం అధ్యక్షులు గుర్రంపాటి హరినాథ్ రెడ్డి



**ఖాజీపేట మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం రైతాంగం, సామాన్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సేవలు ప్రశంసనీయం అని అగ్రహార సహకార సంఘం అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి కొనియాడారు.రైతుల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, పట్టుదలతో ప్రయత్నించి అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 36 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం ద్వారా రైతు బాంధవుడిగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే కర్నూలుకడప జిల్లాల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, రెండు పంటల సాగుకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. ఇది ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి మైలురాయిగా నిలవడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థిరత్వానికి బలమైన ఆధారంగా మారుతుందన్నారు.మైదుకూరు నియోజకవర్గ ప్రజలు తమ అభివృద్ధి కోసం నిరంతరంకృషిచేస్తున్నఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రుణం తీర్చుకోలేనిదని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం సర్వతోము ఖాభివృద్ధిదిశగావేగంగా ముం దుకెళ్తోందని హరినాథ్ రెడ్డి స్పష్టం చేశారు.

# వాల్మీకి పురం ప్రభుత్వ ఆసుపత్రులకు వంద పడకలకు అనుమతులు, పక్కా భవనాలు కల్పించాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వేతర భవనాల్లో నడుస్తున్న ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్స్ స్థిరమైన భవనాలతోపాటు, కలికిరిపీలేరు నియోజకవర్గంలో ప్రభుత్వేతర భవనాలలో ఉన్న 3 రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్స్‌కు శాశ్వత భవనాలు మంజూరు చేయాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం పీలేరు, కలకడ, గుఱ్ఱం కొండ, మండలాల్లో 2012లో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించడం జరిగిందని, మూడు చోట్ల 786 మంది విద్యార్థినీలు చదువు కుంటున్నారని, ప్రభుత్వేతరభవనాల్లో పాఠశాలలు నడుపుతున్నారని, దీని మీద స్పందించి ప్రభుత్వ స్థిరమైన భవనాలునిర్మించడానికి అనుమతులు కల్పించాలని బుధవారం అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘు రామకృష్ణ రాజుకు విన్నవించు కున్నారు. ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్స్ శాశ్విత భవనాల కోసం మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం కూడా ఇచ్చానని తెలియజేశారు.గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిహయాంలో కలికిరి, వాల్మీకిపురం వంద పడకల ఆసుపత్రులకు జీవో ఇవ్వడం జరిగిందని, కొన్ని కారణాలవల్ల ఆగిందని, ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక నాయకులు దాని మీద దృష్టి పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. రోగులకు మెరుగైన చికిత్స అందించడానికి కలికిరిలో ఉన్న 30పడకల ఆసుపత్రి మరియు వాల్మీకిపురం పట్టణాలలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రులకు వంద పడకల ఆసుపత్రులుగాఅనుమతులుకల్పించాలని కోరారు. నిత్యం నియోజవర్గ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ, అభివృద్ధి కోసం పాటుపడుతూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని నియోజకవర్గ కూటమినాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాల నందు సైన్స్ ఎక్స్ పో కార్యక్రమని ఘనంగా నిర్వహించా రు. విద్యార్థిని విద్యార్థులుదాదాపుగా 150 మంది విద్యార్థినీ విద్యా ర్థులు గణితము, భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రానికి సంబంధించి న ప్రాజెక్టు నమూనాలను తయారు చేసుకొని వచ్చారు .ఆప్రాజెక్టులను పాఠశాల ప్రాంగణంలో విద్యార్థు లకు మరియు తల్లిదండ్రులకు సందర్శన నిమిత్తం చాలా చక్కగా ప్రదర్శించారు.విద్యార్థినీ విద్యార్థు లు తల్లిదండ్రులు మరియుఉపా ధ్యా యులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ప్రాజెక్ట్ నమూనాల గురించి చాలా చక్కగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ఏజియం శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్ర మాలు పాఠశాలలో నిర్వహించడం వలన విద్యార్థులలో దాగి ఉన్న సృజనా త్మక శక్తిని వెలికి తీయవచ్చని తెలియజేశారు. ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ ప్రతిఒక్కవిద్యార్థి ఇటువంటి అద్భుత అవకాశాలను వినియోగించుకొని తమప్రతిభనుచూపాలని తెలిపారు. ఈకార్యక్రమంలోపాఠశాలఏజీయం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ స్వాతి, సాఫ్ట్ స్కిల్ డిపా ర్ట్మెంట్ సంతోష్, అకడామిక్ డీన్‌నరసింహులు, వైస్‌ప్రిన్సిపల్ రఘు రామిరెడ్డి,పావని,రాజేశ్వరి,భారతిఏఓ శ్రీనివాసులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నమయ్యను వెట్టిచాకిరి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

■ కార్మికులకు హక్కులు,చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన ■ అన్నమయ్య జిల్లా వెట్టి విమోచన కోలియేషన్ కమిటీ స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : వెట్టి విమోచన కోలియేషన్ ద్వారా రాష్ట్రంలోని 28 జిల్లాల్లో వారం రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని అన్నమయ్య జిల్లా వ్యక్తి విమోచన కోలియేషన్ కన్వీనర్,పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోర్డ్ సంస్థ కార్యాలయంలో వెట్టి విమోచన కొయిలేషన్ ముగింపు వారోత్సవ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వెట్టి విమోచన కోయిలేషన్ కన్వీనర్ పోర్డ్ లలితమ్మ,కో-కన్వీనర్ పసల చంద్రశేఖర్,ధాత్రి చక్రపాణి,కమిటీ సభ్యులు డాక్టర్ జివిఎస్ బాబు,చైతన్య స్వచ్ఛంద సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణిలతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జల్లా లలితమ్మ మాట్లాడుతూ గ్రామాలలో దశాబ్దాలుగా వెట్టిచాకిరి చేసే వాళ్ళు ఉన్నారని, వ్యవసాయం, ఆరోగ్యం,విద్య, వివాహం, ఇతరత్రా అవసరాల కోసం అప్పులు చేసిన



సకాలంలో చెల్లించలేకపోతే వారి వద్ద వెట్టి చాకిరీ చేయించుకోవడం జరుగుతోందని గుర్తు చేశారు. దీని నుండి విముక్తి కల్పించడం కోసమే ప్రభుత్వం, ప్రభుత్వఅధికారులు,స్వచ్ఛందసంస్థలు సంయుక్తం గా క్షేత్ర స్థాయిలో పర్యటించి,ప్రభుత్వ పథకాలను వివరించి,చైతన్య పరచడం జరిగిందని తెలిపారు. వెట్టి విముక్తి కోసం చట్టం వచ్చి 50 ఏళ్లు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని వెట్టిచాకిరి రహిత అన్నమయ్య జిల్లాగా మార్చాలానే ఆశయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుసేన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 9 నుండి 18 వరకు ఎన్జిఓ సంఘాలతో కలసి వారోత్సవాల ద్వారా కార్మికులు పనిచేసే ప్రదేశాలలో పర్యటించి వారికి సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు,ఉపాధి కోసం వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి పని చేస్తున్న ప్రాంతాలను గుర్తించి పర్యటించి వారికి అవగాహన కల్పించామని చెప్పారు.పియర్స్ సంస్థ కన్వీనర్ పసల చంద్రశేఖర్,మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ తరపున డాక్టర్ జివిఎస్ బాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో వెట్టి చాకిరి నిర్మూలన కోసం వారోత్సవాలను విజ యవంతంగా నిర్వహించడం ప్రభుత్వ పథకాల నుంచి కార్మికులకు అవగాహన పెంచడం,వెట్టి నుండి బయటకు వచ్చే వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం,కార్మిక చట్టాలు,హక్కులను గురించి అవగాహన కల్పించి మార్పు తీసు కురావడానికి నాంది పలికామన్నారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీ మంత్రి లోకేష్ బాబుని కలిసిన ఎమ్మెల్యే జహా,జునైద్ అక్బరీ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : అసెంబ్లీ విరామ సమయంలో రాష్ట్ర ఐటీ,మానవ వనరుల శాఖ మంత్రి నారాలోకేష్‌బాబు అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల కూటమి ఎమ్మెల్యేలకి తేనేటి విందు ఏర్పాటు చేశారు.ఈ విందుకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఆయన తనయుడు జునైద్ అక్బరీలు హాజరయ్యారు. ముందుగా వీరిని మంత్రి ఆప్యాయంగా పలకరి ంచి,నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ బాబు చిన్న వయసులోనే



రాజకీయాలలో పేరు ప్రతిష్టలు సంపాదించుకు న్నారన్నారు.అన్ని విషయాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడని, అసెంబ్లీలో తన ఉత్తేజ పూరిత ప్రసంగాలతో ఆకట్టుకుంటున్నారని కొనియాడారు.తన తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రఅభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబుల సూచనలు,సలహాలతో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# పిఆర్సి కమిషన్ ఎప్పుడు వేస్తారు...

**కడప మేజర్ న్యూస్** : 12 పిఆర్సి కమిషన్ ను ఎప్పుడు నియమిస్తారని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కడప లోని బిటిఏ కార్యాలయంలో వారు ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ 11 పి.ఆర్.సి కాలం గడిచిపోయాయి మూడు సంవత్సరాలు అవుతున్నా 12వ పిఆర్సి కమిషన్ ఇంతవరకు ఎందుకు వేయలేదని,గత ప్రభుత్వం ఆలోచనా విధానాలను ప్రస్తుత ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తోం దని, గత ప్రభుత్వం పిఆర్సికి పిఆర్సికి మధ్య కాలం పది సంవత్సరాలుగా ఉంచాలని భావించి దానికనుగుణంగా ప్రణాళికా బద్దంగా సాచివేత ధోరణి కొనసాగించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణి కొనసాగిస్తోందన్నారు. వెంటనే 12వ పిఆర్సి కమిషన్ను నియమించి 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని 11వ పిఆర్సి బకాయిలను చెల్లించడంతోపాటుగా పెండింగ్ లో ఉన్న మూడు డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు, గత ఐదు సంవత్సరాల నుండి సంపాదిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం ఉద్యోగులకు దక్కలేదని ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసు కోవాలన్నారు. ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న పిఎఫ్ నిధుల నుండి లోన్లు తీసుకునే



అవకాశం కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసే దుస్థితి నెలపొందని వాపోయారు. ప్రభు త్వం వెంటనే స్పందించి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్యోతి రామచంద్రబాబు డాక్టర్ హరి కొండయ్య అన్నమయ్య జిల్లా అధ్య క్షులు పల్లం రామచంద్ర తిరుపతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్దయ్య నాగరాజు, డి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

# అక్షరాస్యత పెంచడానికే ఉల్లాస్

– వయోజన విద్య మెంబర్ కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** : సంపూర్ణ అక్షరాస్యతను సాధించేందుకు ఉల్లాస్ కార్యక్రమం తోడ్పడుతోందని వయోజన విద్య మెంబర్ కన్వీనర్ ఎం. వెంకటసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన నిరక్ష రాశులకు అక్షరాలు నేర్పించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. 15 సంవత్సరాలు పైబడిననిరక్షరాశులందరూ సద్వినియోగంచేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# పరీక్షా సామాగ్రి వితరణ

**పెనగలూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గంపెనగలూరు మండలం నల్లపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 75 మంది విద్యార్థులకు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఓబిలి శాఖ వారు పరీక్షా సామాగ్రి అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మూర్తి తెలిపారు.బుధవారం ప్రధానోపాధ్యాయుడికి బ్యాంక్ అధికారులు పరీక్షా సామాగ్రి అందించారు. మార్చి 16 వ తేదీ నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన పరీక్షా సామగ్రిని స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఓబిలి శాఖ వారు అందించడంఅభినందనీయమనిప్రధానోపాధ్యాయులుకె.క్రిష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్‌అఫ్ ఇండియా ఓబిలి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నారా లోకేష్‌తో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా, కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్** : యువనేత, మంత్రి నారా లోకేష్ ఆహ్వానం తో ఉండవల్లిలోని ఆయన నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో కమలాపురం శాసనసభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ప్రజా సేవలో సమన్వయాన్ని పెంపొందించడంతో పాటు ప్రజా ప్రతినిధుల మధ్య కుటుంబ బంధాలను మరింత బలపరిచే సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని చైతన్య రెడ్డి పేర్కొన్నారు. అలాగే కమలాపురం నియోజకవర్గానికి చెందిన పలు అంశాలను చర్చించారు

# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**నందలూరు మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం ఉచిత అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓ 1 నాగయ్య, ఎంఈఓ 2 అనంత కృష్ణులు ఒక ప్రకటనలోతెలిపారు. ఈ ఉచిత అడ్మిషన్ల కొరకు అనాథలు, హెచ్ఐవి బాధితులు, ఎస్సీ,ఎస్టీ వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఓసి లు అర్హులన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి మార్చి 10 వ తేదీ వరకు ఆయా సచివాలయాల్లో గాని,ఆన్లైన్‌ద్వారాగానిదరఖాస్తుచేసుకోవచ్చన్నారు.అర్హులైనవారిని రాష్ట్రస్థాయిలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. వివరాల కొరకు టోల్ ఫ్రీనెంబర్ 1800 4258599 సంప్రదించాలని వారు తెలిపారు.

# పాత వస్తువుల సేకరణకుగ్రామాలకు స్వచ్ఛరథం

ఎంపీడీవో రామనాథరెడ్డి

**రాజుపాళెం,మేజర్ న్యూస్:** గ్రామాల్లో పొడి చెత్తతో పాటు పాత వస్తువుల సేకరణకు ఈ నెల 21 నుండి స్వచ్ఛ రతాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు ఇంట్లో ఉన్న పాత ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు గాజు సీసాలు న్యూస్ పేపర్లు అట్టలు నూనె డబ్బాలు ఎలక్ట్రిక్ వ్యర్థాలు తదితర వాటిని స్వీకరించడం జరుగుతుందన్నారు అందుకు సమానంగా ప్రజలకు నిత్యవసర సరుకులను అందించడం జరుగుతుందన్నారు స్వచ్ఛ రథం కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందించి చెత్త నుండి సంపద పొంది గ్రామ పరిశుభ్రతను కాపాడాలన్నారు ఇంటి,నీటి పన్ను ఇతర వ్యాపార పన్నులు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు ప్రజలు సహకారం అందించాలన్నారు అలాగే ప్రభుత్వం ద్వారా ప్రజలకు ప్రయోజనాలు కలిగించేందుకు పలు సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు అందులో భాగంగా సచివాలయంసిబ్బంది ఇంటి వద్దకువచ్చినప్పుడు ప్రజలు సహకరించాలన్నారు

# ఎస్సార్ఐటీ – ఎచ్‌సిఎల్ టెక్నాలజీస్ చెన్నైల మధ్య ఎంఓయు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొద్దుటూరు హెచ్ సి ఎల్ టెక్ చెన్నైల మధ్య సర్టిఫైడ్ కోర్సెస్, ఇంటర్న్‌షిప్స్, జాబ్ సంసిద్ధత, ప్రాజెక్ట్స్, ప్లేస్మెంట్స్ మరియు అకాడమిక్ ప్రోగ్రామ్స్ విద్యార్థులకు కల్పించడానికి బుధవారం చెన్నై లో హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ ఎస్.ఎమ్.టీ. శివశంకర్, రీజనల్ హెడ్ వినోద్ , సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొద్దుటూరు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. వెంకటేశ్వర రెడ్డి సమక్షంలో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా మా కళాశాల విద్యార్థులకు మెండుగా ఉద్యోగ అవకాశాలు లభించడానికి అవకాశాలు ఉంటాయని కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి తెలపడానికి గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, హెచ్వోడీలు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

▪ మార్చి 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం ▪ ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం – టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్;** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరంకళ్యాణవేదికవద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.అటు తర్వాత జేఈవో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు .బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకుఎలాంటిఅసౌకర్యాం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు,అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు.స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులనుఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మప్రచారపరిషత్‌భజనబృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సిఈ టి.వి.సత్య నారాయణ, ఎస్ఇలు మనోహర్, నరసింహమూర్తి, ఎస్ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, సిపిఆర్ఓ డా. టి.రవి, సీఎంవో డా.కుసుమ కుమారి, ఆలయ డిప్యూటీఈవోశ్రీమతిప్రశాంతి,అదనపు ఆరోగ్యశాఖ అధికారి డా. సునీల్, డిపిపి ప్రత్యేక అధికారి రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నారాయణమ్మ మూడో వర్ధంతి సందర్భంగా అన్నదానం

అనాథ విద్యార్థులకు కుటుంబ సభ్యుల సేవా కార్యక్రమం



**కడప మేజర్‌న్యూస్ :** ప్రముఖ కథా రచయిత పోతురాజు వెంకట సుబ్బన్న సతీమణి కీర్తిశేషులు నారా యణమ్మ మూడో వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు, కడప నగరంలోని అమ్మ ఒడి అనాథ శరణాలయంలో చదువుకుంటున్న అనాథ విద్యార్థులకు అన్నదానం నిర్వహించి ఆమెజ్ఞాపకాన్నిస్మరించుకున్నారు,స్థానికఆశ్రమంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఆనందంతో భోజనం స్వీకరించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు రిటైర్డ్ తహసీల్దార్ భారతి, పోతురాజు సుభాష్ బాబు, పురుషోత్తం, లోకేష్, పాలెం సుబ్బరాయుడు తదితరులు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలోగౌరవం,మర్యాదలు లభిస్తాయని పేర్కొన్నారు, అనాథల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఆశ్రమంలో చక్కగా చదువుకుని, భవిష్యత్తులో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు, నారాయణమ్మ జీవించిన కాలంలో పేదల పట్ల అపారమైన కరుణ చూపుతూ ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ఆమెకు ఎంతో ఇష్టమని గుర్తు చేశారు, ఆమె సేవా స్ఫూర్తిని కొనసాగించడం కుటుంబ సభ్యుల బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు,అన్నదానంకార్యక్రమం ద్వారాఅనాథ విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసిందని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు,కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు..

# నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్సీ దంపతులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** తాడేపల్లిలోని ఉండవల్లిలో విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నివాసంలో కడప రాజంపేట ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆయన సతీమణి ఉమాదేవిలు లోకేషన్ కలిశారు. సందర్భంగా నార లోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించి కడప జిల్లా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆడపడుచులకు మంగళగిరిలొ పట్టుచీరలను సాంప్రదాయ పద్ధతిలో అందజేయడం జరిగింది. అనంతరం ఆయన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు రాజకీయాల విషయాలపై చర్చించారు

# రిషిక ప్రియ అంత్యక్రియల్లో పాల్గొన్న సుగవాసి, చమర్తి

బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



**వీరబల్లి, మేజర్‌న్యూస్;** రిషిక ప్రియ అంత్యక్రియల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు, చమర్తి జగన్మోహన్ రాజుబాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మదనపల్లిలో హత్యకు గురైన చిన్నారి రిషిక ప్రియ అంత్యక్రియలు బుధవారం రోజు ఆమె సొంత సగమల పల్లె గ్రామ రాగిమానుదిన్నెపల్లెలో అత్యంత విషాదకర వాతావరణంలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు రాజంపేట ఇంచార్జి జగన్మోహన్ రాజు తో పాల్గొని చిన్నారి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చిన్నారి తండ్రి గోపినాథ్‌ని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రసాద్ బాబు వారు పడుతున్న వేదనను చూసి చలించిపోయారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ.. "ఇంతటి అమానుష ఘటన జరగడం అత్యంతభాధాకరం. ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం రిషిక ప్రియ కుటుంబానికి పూర్తి అండగా ఉంటుంది ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందేలా వ్యక్తిగతంగా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సురేంద్ర రెడ్డి ,బాణుగోపాల్ రాజు స్థానిక టిడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోగ్రామస్తులు పాల్గొన్నారు.



# తల్లితండ్రులకు అవగాహన లేకపోవడం వల్లే బాల్య వివాహాలు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** బాల్యవివాహాలు నిషేధించి బాలల హక్కులను కాపాడుదామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ ముని రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో ఆరోగ్య క్లినిక్ లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులకు అవగాహనలేకపోవడం వల్లచిన్నతనంలోనేపిల్లలకువివాహాలు చేస్తున్నారని అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలునిండిన తర్వాత వివాహం చేయాలని అన్నారు. చిన్న వయసులో వివాహం చేయడం వలన వారు పుట్టే పిల్లలు బరువు తక్కువ గా పుడతారని శిశు మరణాలు కాన్పు లేక మాతృ మరణాలు జరుగుతాయని తెలిపారు. ఆడపిల్లలతల్లిదండ్రులు వివాహవయసు గురించిఅవగాహన కలిగి ఉండాలని అన్నారు.కార్యక్రమంలో హెల్త్‌సూపర్వైజర్ రవిశంకర్ రెడ్డి లతోపాటు మహిళా పోలీస్‌సుప్రజ,మహిళలు డ్వాక్రాగ్రూప్‌సభ్యులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్టాప్‌లో ఆపని బస్సులు విద్యార్థులకు రోజువారీ ఇబ్బందులు

మైదుకూరుపోరుమామిళ్ల రూట్‌పై ఆర్టీసీపై విద్యార్థుల ఆవేదన

**మైదుకూరు మేజర్‌న్యూస్:** కడప జిల్లా మైదుకూరు డిపోకు చెందిన మైదుకూరు పోరుమామిళ్ల రూట్ బస్సు స్టాప్‌లో సరిగ్గా ఆపకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ బస్సు స్టాప్ వద్ద వేచి ఉన్నప్పటికీ డ్రైవర్ బస్సును దాదాపు 100 మీటర్ల దూరంలో ఆపుతూ విద్యార్థులను పరుగెత్తించే పరిస్థితి నెలకొంది. స్థానికంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ కారణంగా ఆలస్యంగా చేరుతున్నామని వాపోతున్నారు. కొందరు విద్యార్థులు రోడ్డుపై పరుగెత్తుతూ ఎక్కాల్సి వస్తోందని, ఇది ప్రమాదకరమనిచెబుతున్నారు.ముఖ్యంగా బాలికలు చిన్నారులకు ఈ పరిస్థితి భయాందోళన కలిగిస్తోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల ప్రకారం, పలుమార్లు డ్రైవర్–కండక్టర్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. బస్సు స్టాప్ వద్ద ఆపాలని కోరితే నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారని ఆరోపిస్తున్నారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత డ్రైవర్, కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, స్టాప్‌లోనే బస్సు ఆగేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా రూట్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.





## ఘనంగా ఏఐటీయూసీ మండల ఏడవ మహాసభ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో స్థానిక అంబేద్కర్ భవనం నందు ఏఐటీయూసీ మండల సమావేశం కేశవ అధ్య క్షతన జరిగినది. ఏడవ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ హాజరై అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ, టిడిపి ప్రభుత్వాలు కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని, కార్మికులకు నాలుగు కోడ్ లు గా కుదించడం, వెట్టి చాకిరీకి, బానిసలుగా, కార్పొరేటర్ యజమానుల వద్ద ఉండే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేయడం అన్యాయమని, దానికి వత్తాసు పలుకుతున్న టిడిపి ప్రభుత్వానికి ఒక మంచి మెసేజ్ రూపంలో కడపలో జరిగే 12వ జిల్లా మహాసభలకు వేదిక కాబోతున్నది. అందుకోసం కార్మికులందరూ ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలపై ప్రజలకు వివరించాలని వారు కోరారు. అనంతరం ఏడవ మండల మహాసభ సందర్భంగా నూతన అధ్యక్షునిగా పీరయ్యను, కార్యదర్శిగా మహమ్మద్ హుస్సేన్, సఫా ను , రెండోసారి ఏకగ్రీవంగా ఎన్ని కవ్వడంజరిగింది . వీరితోపాటు మండల సహాయ కార్యదర్శిగా కోడూరు కేశవ, నరసింహులను, ఉపాధ్యక్షులుగా రేణుకమ్మ, విష్ణు నరసింహులను, తదితరులతో పాటు 21 మంది నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలసహాయకార్యదర్శికోడూరు కేశవ, హమాలీ నాయకులు సుబ్బయ్య, గురప్ప, ఆటో నాయకులు సుధాకర్, సుబ్బు, బాబు, గురప్ప, పంచాయతీ నాయకులు ఆంథోనీ, గురయ్యా, మిడ్ డే మిల్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుకమ్మ, గురమ్మ, షాహిదా, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## అవధూత కాలప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**నందలూరు మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా శ్రీశ్రీశ్రీ అవధూత కాలప్ప స్వామికి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ .లయన్ కుర్ర మణి తెలిపారు. అనంతరం కాలప్ప స్వామికి పాలాభిషేకం చేసిభక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమం తదు పరిఅల్పాహారంభక్తులకు, ప్రజలకు అందివడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్మార్వో జయ్యన్న, సర్పంచ్ మోడపోతుల రాము, వార్డ్ మెంబర్ గంధం గంగాధర్, రవిశంకర్, రైల్వే రిటైర్డ్ గార్డ్ గురు ప్రసాద్ రిటైర్డ్ హెడ్మాస్టర్‌రామచంద్రయ్య, శ్రీరామ్ హరినాథ్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరినర్సింహులు,లక్ష్మీనారాయణ యాదవ్, గాడిసునీల్‌రెడ్డి, గుండు సురేష్, ఆనాల మధు, జయకుమార్ , రేగిమడుగు హేమంత్, విస్డం స్కూల్ అధినేత సుధాకర్, ఆర్టీసీ రవి పాల్గొనడం జరిగినది తదుపరి నాలుగు సంవత్సరాల నుంచి దీపారాధన చేస్తున్నటువంటి పర్వతమ్మకి సన్మానం చేయడం జరిగినది

# చిన్నారి రిషిక ప్రియ హత్య అందరినీ కలచివేసింది

**- నిందితుడు ఆత్మహత్యతో చిన్నారికి న్యాయం - మహిళలు,చిన్నారులు జోలికొస్తే అంతం తప్పదు - టిడిపి నేత నాగూర్ వలి (షో ఆప్ శీనా) స్పష్టం**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారిపల్లెకి చెందిన రిషిక ప్రియ (7) హత్య అందరిని కలచివేసిందని,నిందితుడు ఆత్మహత్యతో చిన్నారికి న్యాయం జరిగిందని చిన్నారులు,మహిళల జోలికొస్తే కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు,టిడిపి నేత నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ శివరాత్రి మరుసటి రోజైనా సోమవారం రిషిక ప్రియ అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై సత్వరమే స్పందించిన పోలీసులు చిన్నారి కోసం గాలింపు చర్యలు చేపట్టారన్నారు. అయితే మంగళవారం ఉదయం చిన్నారి ఇంటికి సమీపంలో ఉన్న ఓ మానవమృగంచేతిలోపాసవికంగా హత్య కాబడిం దనిగుర్తించారన్నారు. దీంతోనీరుగట్టువారి పల్లెలోని చేనేత కార్మికులు,ప్రజలు,మహిళా సంఘాలు, కుల



మతాలకు అతీతంగా,వివిధ పార్టీల నాయకులు చిన్నారికి న్యాయం జరగాలని నినదించి,రోడ్లపై బైఠాయించారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,హోం మంత్రి అనిత,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్,కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ నీరుగట్టువారిపల్లెకి చేరుకొని నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని చిన్నారి తల్లిదం డ్రులు,స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. ఈ పరిణామాలనేపథ్యంలో పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం రాత్రి అంగళ్లు సమీపంలోని కనసానివారిపల్లిచెరువులోమృతదేహంగా తేలడం తో ఇది దేవుడు ఇచ్చిన తీర్పుగా ప్రజలంతా శాంతించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సైతం చిన్నారుల జోలికి వస్తే వారికి అదే ఆఖరి రోజు అని హెచ్చరించడంతో నేరస్తుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. రిషిక ప్రియా మృతికి న్యాయం జరగాలని ఇంతమంది ప్రజలు స్వచ్ఛందంగా సంఘీభావం తెలపడం నిజమైన నివాళి అని,చిన్నారి అంత్యక్రియలకు టిడిపి జిల్లా అధ్యక్షుడుసువాసిప్రసాద్‌బాబు,రాజంపేట పార్లమె ంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజులు అశ్రు నయనాలతోపూర్తిచేశారన్నారు. ఇలాంటి ఘటన లను పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం పటిష్టచర్యలుచేపడుతుందనిఆయనస్పష్టం చేశారు.

# ముస్లింల కబరస్థాన్ మీదుగా ఫ్లై ఓవర్ నిర్మాణం సబబు కాదు

- కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా అభ్యంతరం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏపీలోని మంగళగిరి నియోజకవర్గంలో ముస్లింల సమా ధులపైగా ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలనే ప్రభుత్వ ఆలోచనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాధులు కేవలం భూమి ముక్కలు కావు,అవి ఒక సమాజపు భావోద్వేగాలు, వారి ఆధ్యాత్మిక విశ్వాసాలు,పూర్వీకుల జ్ఞాపకాలకు ప్రతీకలన్నారు. భారత రాజ్యాంగం ప్రతి మతానికి సమాన గౌరవాన్ని,వారి ఆచార వ్యవహారాలకు రక్షణను హామీ ఇస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో మతపరమైన సెంటిమెంట్లను దెబ్బతీయడం ప్రజాస్వామ్యానికి,సెక్యులర్ విలువలకు విరుద్ధ మని గుర్తు చేశారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదు,కానీ అభివృద్ధి పేరుతో ఒకవర్గం భావోద్వేగా లను పక్కన పెట్టడం అనైతికం, ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి,సంబంధిత మత పెద్దలు,స్థానిక ప్రజలతోచర్చలుజరపాలనికోరారు. ఈ అంశంపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించక పోతే,మైనారిటీ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమించడానికి వెనుకాడదని స్పష్టం చేశారు. సామాజిక సమైక్యత,పరస్పర గౌరవం,రాజ్యాంగ పరిరక్షణ ఇవే మా ధ్యేయాలని పేర్కొన్నారు.



## ఆర్‌టీఈ చట్టం కింద ఉచిత అడ్మిషన్లు - దరఖాస్తులు ప్రారంభం

- ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి - మండల విద్యాశాఖ అధికారులు

**వల్లూరు మేజర్‌న్యూస్ :** రైట్ అఫ్ చిల్డ్రన్ టూ ఫ్రీ అండ్ కంపుల్సొర్య్ ఎడ్యుకేషన్‌యాక్ట్ -2009చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశాల కోసం ప్రైవేట్ పాఠశాలల్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వల్లూరు మండల విద్యా శాఖ అధికారులు తెలిపారు, వల్లూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఈఓ-1 ఎస్. కరీముల్లా, ఎంఈఓ2 విజయరెడ్డిలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు ఒకటవ తరగతిలో ఉచితంగా ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు, దరఖాస్తులు 20-02-2026 నుండి 10-03-2026 వరకు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించబడతాయని తెలిపారు, దరఖాస్తుదారుడు ఐదు సంవత్సరాల వయస్సు పూర్తిచేసి ఉండాలన్నారు, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1,20,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1,44,000 లోపు ఉండాలని పేర్కొన్నారు, దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ ఎంవ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు, అలాగే సమీప గ్రామ/వార్డు సచివాలయం, మీ-సేవా కేంద్రం లేదా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు, అర్హులైన తల్లిదండ్రులు ప్రభుత్వము కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు, ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించడం కోసమేనాని అన్నారు..

# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ పై కవర్లు పంపిణీ

**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు, కలికిరి, కేవీ పల్లి, కలకడ మండలాలకు సంబందించిన మామిడి రైతులకి ఒక హెక్టర్ కి 15 వేల కవర్లు 50 శాతం సబ్సిడీ తో కవర్లు ఇవ్వడం జరుగుతుంది. ఒక రైతుకి గరిష్టంగా 2 హెక్టర్ల వరకు అనగా 30 వేల కవర్లు ఇవ్వడం జరు గుతుంది. ఒక కవర్ మొత్తం కాస్ట్ రెండు రూపాయలు, ఇందులో రైతు వాటాగా ఒక రూపాయి కట్టవలసి ఉంటుంది. కవర్లు కావలసిన రైతులు వాళ్ళ భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, పాస్ పోర్ట్ సైజు ఫోటో పీలేరు ఉద్యాన శాఖ ఆఫీస్‌లో ఇచ్చి కవర్లు తీసుకో వచ్చును. ఉద్యానవన అధికారి సుకుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మామిడి ఫ్రూట్ కవర్ల వల్ల కలిగే ప్రయోజనాలు ఫ్రూట్ ఫ్లై నుంచి రక్షణపండ్లను ఫ్రూట్ ఫ్లై గుడ్లు పెట్టకుండా కాపాడుతుంది. పండ్లు పురుగు పడకుండా మంచి క్వాలిటీ వస్తుంది. పురుగులు వ్యాధుల నియంత్రణ త్రిప్స్, మీలీబగ్స్ వంటి పురుగుల దెబ్బ తగ్గుతుంది. యాంత్రాక్నోస్ వంటి ఫంగల్ వ్యాధులు తగ్గుతాయి. సన్‌బర్న్ తగ్గింపుఎండ వేడి వల్ల పండ్లపై వచ్చే కాలిన మచ్చలు తగ్గుతాయి. మంచి రంగు, క్వాలిటీపండ్లు సమానంగా పెరిగి మంచి రంగు, మెరుగు వస్తుంది. మార్కెట్‌లో మంచి ధర వస్తుంది. రసాయనాల వినియోగం తగ్గింపు స్ప్రేలు తక్కువ అవసరంఅవుతాయి. ఖర్చు తగ్గుతుంది, అవశేషాలు తగ్గుతాయి. దుమ్ము పక్షుల నష్టం తగ్గింపుదుమ్ము పడకుండా, పక్షుల దెబ్బ తగ్గుతుంది. ఏప్రిల్ మరియు మే నెలలో వచ్చే గాలులు వచ్చినప్పుడు కాయ రాలకుండా ఉంటుంది తెలిపారు. ఇప్పటివరకు 46 మంది రైతులు నమోదు చేసుకుని కవర్లు తీసుకెళ్లారని ఆయన తెలిపారు

## మదనపల్లి చిన్నారి హత్యాచార ఘటన విషాదకరం

కాంగ్రెస్ యువనేత వెన్నపూస మధు రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :**మనుషుల మధ్యనే ఉంటున్న కులవర్ధన్ లాంటి సైకోలకు సమాజం లో బ్రతికే నైతిక హక్కు,అర్హతలు లేవని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెన్నపూస మధు రెడ్డి అన్నారు. బుధవారం కడపలోని వారి కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు. మైనర్ బాలికను అత్యాచారం చేసి ఆపై డ్రమ్ములో దాచాడు కులవర్ధన్ అనే నీచుడు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతగాని తనం వలన ఇంకెంత మహిళలు బలి అవ్వాలని ప్రశ్నించారు. ఒక మహిళా హోం మంత్రిగా నేను నా రాష్ట్ర మహిళలను కాపాడుకుంటున్నాను అని ఇప్పుడుజరుగుతున్న అసెంబ్లీ సాక్షిగా చెప్పగలరా? అని నిలదీశారు. ఇలాంటి సంఘటనలు గంటకు 5 జరుగుతు న్నాయని స్వయానా మీరే అసెంబ్లీలో చెప్పారని గుర్తు చేశారు. కానీ మీరు తీసుకున్న చర్యలు ఏంటో ఆంధ్రా రాష్ట్ర ప్రజలకు తక్షణమే సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నామని ఆయన అన్నారు

# ఘనంగా భాషోత్సవాలు ప్రారంభం



**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** మండలం లోని అన్ని పాఠశాలల్లో గురువారం భాషోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆంగ్ల భాషలో చిన్న చిన్న కథలను విద్యార్థులచే చెప్పిం చడం, క్విజ్ లు నిర్వహిం చడం, అభినయం చేయడం లాంటివి జరుపుకున్నారు.మండల విద్యా శాఖాధికారి పి.రెడ్డి భాషా చిన్నకమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాషోత్సవాల్లో పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సూచనలను తెలి పారు.ప్రతి విద్యార్థి కూడా తన మాతృభాష తో పాటు ఇతర భాషలను కూడా నేర్చుకుని,ప్రావీణ్యం సంపాదిస్తే ఉన్నత స్థానాలకు వెళ్ళడానికి దోహదం చేస్తాయని అన్నారు.ఈ భాషోత్సవాల్లో మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకాశంలో నెలవంక దర్శనం నేటి నుంచే రంజాన్

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగాముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. ఇండియా లో 19 వ తేదీ గురువారం తెల్లవారుజాము నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభ మవుతాయి.సౌదీఅరేబియాలోనెలవంక కనిపించి నట్లు మతపెద్దలు తెలిపారు. అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగగా భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది. పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అలాగే సౌదీ సుప్రీం కోర్టుకూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది. భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడారంజాన్‌మాసంప్రారంభం అయి నట్టుగాభావించవచ్చు.ఇకరంజాన్‌మాసం ప్రార ంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యంకల్పిస్తూ ఉత్తర్వులుజారీచేసింది. ఉపవా సాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది. పవిత్రరంజాన్‌మాసం సందర్భంగా ముస్లింఉద్యోగులకుఈమేరకుప్రత్యేకమైన వెసులు బాటు కల్పించింది. తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులుతమవిధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది. ఇక ప్రభుత్వ నిర్ణయంపైముస్లింఉద్యోగులుహర్షంవ్యక్తం చేశారు.

# డ్రగ్స్ నియంత్రణపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### మదనపల్లి ఘటనపై ఆర్ఎస్ఎఫ్ స్పందన



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మదనపల్లిలో బాలికపై జరిగిన దారుణ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి.యం. ఓబులేసు యాదవ్ తెలిపారు. ఈ ఘటనకు మాదకద్రవ్యాల ప్రభావం కూడా ఒక కారణమై ఉండొచ్చని ఆయన అభిప్రా యం వ్యక్తం చేశారు. డ్రగ్స్ నియంత్రణపై ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బుధవారం ఆర్ఎస్ఎఫ్ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలలపై నేరాలు పెరుగు తున్న నేపథ్యంలో కఠిన చర్యలు అవసరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల సరఫరా పెరగడం ఆందోళనకర మని పేర్కొన్నారు. స్కూళ్లు, కళాశాలల పరిసరాల్లో కూడా డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయనే ఆరో పణలు వస్తున్నాయని చెప్పారు.డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలనుఅరికట్టేందుకురిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్య టించి పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని, దాని ఆధారంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలుతీసుకున్నప్పుడే ఇలాంటి ఘట నలుతగ్గుతాయని,లేకపోతేపునరావృతం అవుతా యని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వంశీ, నాయకులు హరి పాల్గొన్నారు.

# సోషల్ జస్టిస్ డే అవగాహన కార్యక్రమం విజయవంతం చేయాలి

### ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు

**చెన్నూరు మేజర్ న్యూస్ :** డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ , కడప వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూచనల మేరకు ఫిబ్రవరి 20న "సోషల్ జస్టిస్ డే "సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 20న ఉదయం 11:30 గంటలకు,చెన్నూరులోని ఎంపీడీఓ కార్యా లయం లోని సభా భవనంలో నిర్వహించ బడు తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ప్రజలు, ఆశావర్కర్లు,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన నున్నాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సెక్రటరీ-కమ్-సీనియర్ సివిల్ జడ్జి,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కడప వారు ఎస్.బాబా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై సామాజిక న్యాయం,ఉచిత న్యాయ సహాయం, మహిళలు,పిల్లలు,వృద్ధులు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,పోలీస్ శాఖ ప్రతినిధులు,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్,ప్యానెల్ లాయర్లు,పారా లీగల్ వాలంటీర్లు పాల్గొననున్నట్లు తెలిపారు. కావున సంబంధిత శాఖల అధికారులు,ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవగాహన కార్యక్ర మాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు కోరారు.

# అన్ని శాఖల ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సమగ్ర హెచ్ఆర్ పాలసీ ప్రకటించాలి: జేఏసీ డిమాండ్

**కడప మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా హెచ్ఆర్ పాలసీ రూపొందించేందుకు ఉన్నతస్థాయి కమిటీని నియమించిన నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ స్వాగతించింది. ఇది మంచి పరిణామమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. అయితే, ఇదే చిత్తశుద్ధిని రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల కూడా చూపాలని వారు డిమాండ్ చేశారు.ఈ మేరకు జేఏసీ చైర్మన్ దూసి భానుజీరావు, ప్రధాన కార్యదర్శి పి. గురునాథ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, "ఒకే రాష్ట్రంలో రెండు రకాల న్యాయాలు ఉండకూ డదు. పీఏసీఎస్ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్, హెచ్ఆర్ పాలసీ ఇస్తే, ఇతర శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్‌సిబ్బందినిఎందుకు విస్మరిస్తున్నారు?" అని ప్రశ్నించారు.ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్పష్టమైన జాబ్ చార్ట్, ఉద్యోగ భద్రత, సరైన సెలవుల విధానం లేవని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల మౌఖిక ఆదేశాల మేరకే పనిచేయాల్సి వస్తోందని తెలిపారు. పీఏసీఎస్ సిబ్బందికికల్పించినట్లే, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా స్పష్టమైన విధివిధానాలతో కూడిన సమగ్ర హెచ్ఆర్ పాలసీ అత్యవసరమని పేర్కొన్నారు. పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయికమిటీని నియమించినట్లే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్య లను అధ్యయనం చేయడానికి వెంటనే హై పవర్ కమిటీని నియమించాలని వారు కోరారు. కేవలం వేతనాలకే పరిమితం కాకుండా, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, ఆరోగ్య భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి అంశాలను కూడా హెచ్ఆర్ పాలసీలో పొందుపరచాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని శాఖల ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సమగ్ర హెచ్ఆర్ పాలసీ రూపొందిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, లేనిపక్షంలో హక్కుల సాధన కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని జేఏసీ హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దివాకర్ బాబు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీవరప్రుత్ర,అలాగేవెంకటసుబ్బయ్య, రామ చంద్ర,సుదర్శన్,నరసింహ, చెన్నయ్య పాల్గొన్నారు.

# బడ్జెట్ లో ప్రధాన మంత్రి జన్ వికాస్ యోజన ద్వారా రాష్ట్ర మైనార్టీ లకు పెద్దపీట

### బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** బడ్జెట్లో ప్రధాన మంత్రి జన్ యోజన ద్వారా రాష్ట్ర మైనార్టీల సంక్షేమానికి 300 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.తెలిపిన ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు బా ను ప్రకాష్ రాజు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మైనార్టీలకు పెద్ద పీట వేస్తోశీదని తెలిపారు. ఒంటిమిట్ట లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో సోమవారం విలేకరులతో మాట్లాడారు ఉర్దూ భాషాభి వృద్ధికి 7.78కోట్లు, ఉర్దూ ఘర్, ఉర్దూ గ్రంధాలయాల అభివృద్ధి కి 2.85కోట్లు మైనార్టీ నిరుద్యోగుల శిక్షణకు 3.97కోట్లు కేటాయించారు. తల్లికి వందనం పథకాన్ని 15శాతం మైనార్టీ లకు వర్తింపజేస్తున్నారని భాను ప్రకాష్ రాజు పేర్కొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదినం సందర్భంగా అన్నదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జన్మదినం సందర్భంగా బుధవారం పట్టణంలోని విజయకుమార్ సర్కిల్ వద్ద వున్న అన్నా క్యాంటీన్ లో సీఎం రమేష్ కుటుంబ సభ్యుడు సారధి నాయుడు ఆధ్వర్యంలో ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి ఆహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోట్లదుర్తి వాసి, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి సూచనల మేరకు త్వరలో అన్నా క్యాంటీన్ లో భోజనం చేసే వారి సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ కార్యక్ర మంలో సుధాకర్ నాయుడు, జగన్, సుబ్బారెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు.

# బంధువులు లేని మృతదేహానికి దైవ సేవగా అంత్యక్రియలు చేసిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** కొత్త మార్కెట్ లోని ఇస్కాన్ టెంపుల్ దగ్గరబిక్షాటన చేస్తు గుర్తు తెలియని వ్యక్తి మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు లేకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్‌సుబహన్, వైస్‌ప్రసిడెంట్‌మునీంద్ర, నరేంద్ర, గంగాధర్.కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్. తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.82972 53484, 9182244150.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు గాయాలు

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నశ్రీనివాసులకు గాయాలుఅయ్యాయి. విధి నిర్వ హణలోభాగంగాపట్టణంలోని మార్కెట్‌యార్డ్‌సమీపంలో ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మరొక ద్విచక్ర వాహనం ఢీకొంది దీంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీనివాసులకు కాలువిరిగింది చికిత్స కోసంఆయనను ఆస్పత్రికి తరలించారు

## సిసలైన సాహిత్య పరిశోధకుడు డా.తవ్వా వెంకటయ్య:సుప్రసిద్ధ కథ నవలా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి



**మైదుకూరు మేజర్‌న్యూస్** : రాయలసీమ కథాసాహిత్యం పై పరిశోధన చేసిన డా. తవ్వా వెంకటయ్య రాయలసీమ తొలి కథలను వెలుగు లోకి తీసుకొచ్చిన సిసలైన సాహిత్య పరిశోధకుడని సుప్రసిద్ధ నవల, కథా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి కొనియాడాడు. మదనపల్లె రచయితల సంఘం ఆహ్వానం మేరకు మంగళవారం ఉదయం డా.తవ్వా వెంకటయ్య అధికార భాషా సంఘం పూర్వ సభ్యుడిగా మదనపల్లె శాఖా గ్రంధాలయ సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠకుల తో మాట్లాడి, గ్రంథాలయంలోని అన్ని శాఖలను సందర్శించి, గ్రంథములను పరిశీలించి గ్రంథాలయ సంస్థ అధికారిణి ఆర్ వసంత కుమారిని అభినందించారు. అలాగే స్థానిక రచయితలతో తెలుగు భాషాభివృద్ధికి చేపట్టవలసిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మదనపల్లె రచయితల సంఘం ఆధ్వర్యంలో మదనపల్లె జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డా. తవ్వా వెంకటయ్యకు ఘన సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో టి.ఏస్.ఏ కృష్ణమూర్తి వెంకటయ్య గురించి మాట్లాడుతూ రాయలసీమ తొలి కథా సాహిత్యంపై పరిశోధన చేసి రాయలసీమ కథా సాహిత్యం మిగిలిన తెలుగు ప్రాంతాల కంటే ఏమాత్రం వెనుకపడలేదని తన పరిశోధన ద్వారా తెల్చారని పేర్కొన్నారు. తన పరిశోధన వల్ల మదన పల్లె కు చెందిన కథా రచయిత ఎం.వి పాపన్న గుప్త 1927లో కథలు వెలుగులోకి తెచ్చారని ఫలితంగానే ఎం.వి పాపన్న గుప్తా చిత్తూరు జిల్లా తొలి కథా రచయితగా గుర్తింపు పొందారన్నారు. వెంకటయ్య పరిశోధనతో రాయలసీమ నాలుగు జిల్లాల తొలితరం కథా రచయితలు, రచయిత్రులు వెలుగులోకి వచ్చా రన్నారు. రాయలసీమలో కరువులు, కక్షలు వ్యవసాయ సంబంధ కథలే తప్ప హాస్య సంబంధ కథలు లేవనుకున్న సందర్భంలో ఈయన తన పరిశోధన ద్వారా 1965లో ఇదే పట్టణానికి చెందిన విద్వాన్ నెత్తం నరసింహులు రాసిన "హాస్య కథావళి" ని వెలువలోకి తెచ్చారన్నారు. చారిత్రక పరిశోధకులు రాటకొండ నాగవంశీధర్ మాట్లాడుతూ తవ్వా వెంకటయ్య చేసిన రాయల సీమ తొలితరం పరిశోధన గ్రంథం రాయలసీమ కథా సాహిత్య చరిత్రను తిరగరాసిం దన్నారు. రాయలసీమలో పలు విశ్వవిద్యాల యాలలో ఎంఏ విద్యార్థులకు మరియు రాయ లసీమ కథా సాహిత్యం పైన పరిశోధన చేసే పరిశోధక విద్యార్థులకు ఈయన పరిశోధన గ్రంథం ప్రధాన ఆధార గ్రంథం గా ఉందని గుర్తు చేశారు.పద్యకవి కరణం బాబు విద్యాసాగర్ మాట్లాడుతూ తవ్వా సాహిత్య కృషిని గుర్తించి గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులుగా నియమించిందన్నారు.1960 నుంచి ఇప్పటి వరకు అధికార భాషా సంఘం సభ్యులుగా నియమించ బడిన అతి పిన్న వయస్కుడిగా తవ్వా వెంకటయ్య గుర్తింపు పొందారన్నారు. ఈ సందర్భంగా మదనపల్లె గ్రంథాలయ గ్రంథాలయ అధికారిణి, ఆర్. వసంత కుమారి మాట్లాడుతూ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంక టయ్య గ్రంథాలయాన్ని సందర్శించడం సంతోషమ న్నారు.ఈకార్యక్రమంలోసమీక్షకులు ఎన్.శ్రీనివాసులునాయుడు,గాయకులువై. నరసిం హారెడ్డి,ఇంజనీరింగ్‌కళాశాలవిద్యార్థి బి.శివా నాయక్, లైబ్రరీ సహాయకులు జయమ్మ, సాహిత్య అభిమానులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## పెనగలూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్




**కడప మేజర్‌న్యూస్ :** ఏపీ మోడల్ స్కూల్ పెనగలూరులో గతంలో బాలికల హాస్టల్ లో మతిస్థిమితం లేని అమ్మాయిని హింసించి అమా నుషంగా కొట్టినటువంటి విషయంలో పార దర్శకంగా నిజా నిజాలు నిర్ధారించి ఆ ఘటనకు కారణమైనటువంటి ప్రిన్సిపాల్ ని వారి కుటుంబ సభ్యులైన అన్న తండ్రిని పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం విచా రణకు విచ్చేసినటువంటి ఉపవిద్యా శాఖ అధికారి నాగయ్యకివినతిపత్రంఅందజేసినట్లు రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ తెలియజేసింది, అలాగే హాస్టలకు సంబంధించి పిల్లలను ప్రిన్సిపాల్ తన సొంత ఇంటిలో ఇంటి పనికి వంట పనికి ఉపయోగించుకుంటున్నారని అలాగే హాస్టల్స్ లో పనిచేసేటువంటి హక్కులను పాఠశాలలో పనిచేసేటువంటి ఆయాలను తన ఇంటిలో సొంత పనులకు ఉపయోగించుకుంటూ పిల్లల చేత వెట్టి చాకిరి చేస్తున్నారని అలాగే హాస్టల్లో ఉన్నటువంటి సరుకుల్ని ఇంటికి తరలిస్తున్నారని దీనికి బాధ్యులైనటువంటి వాళ్ళ అన్న వాళ్ళ తండ్రి పైన అలాగే ప్రిన్సిపాల్ పైన విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కూడా కోరడం జరిగింది.అలాగే గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ప్రిన్సిపాల్ అన్న తండ్రి పాఠశాలలకు సంబంధించినటువంటి అధికారిక కార్యక్రమాలలో అలాగే టీచర్లకు సంబంధించినటువంటి సర్వీస్ పరమైనటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటూ టీచర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ, విద్యార్థుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ ఉన్నారని దీని మీద కూడా సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఉపవిద్యాశాఖఅధికారికివినతిపత్రం అందజేయడం జరిగినది.అలాగేప్రిన్సిపాల్ టీచర్లు ఇద్దరు కుమ్మక్కై టీచర్లు ప్రతిరోజు స్కూల్ కి లేటుగా వస్తున్నానని ఏమీ అనకుండా విద్యార్థుల పట్ల వారు చదువులు పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నటు వంటి ప్రిన్సిపాల్, టీచర్ల మీద కూడా చర్యలు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరడమైనది. అలాగే గత రెండు సంవత్సరాల నుంచి ఆరవ తరగతి, ఏడు ఎనిమిది తరగతుల్లో అడ్మిషన్లలో జరిగినటువంటి అవకతవకల మీద కూడా పూర్తిగా విచారణ చేసి మున్సిపల్ మీద చెరువులు తీసు కోవాలని ఈరోజు విచారణ అధికారికి పాఠశాలలో కలిసి వినతిపత్రం అందజేయడంజరిగినది.విచారణ సరిగా లేనటు వంటి సందర్భంలో తదుపరి కార్యాచరణకు మేము సిద్ధమని అవసరమైతే రాష్ట్రస్థాయిలో కమిషనర్ ఎదుట కూడా ధర్నా చేయడానికి కూడా వెనకాడ బోమని వాళ్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యుడు గురు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు కొండయ్య, జిల్లా కమిటీ సభ్యులు జస్వంత్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### – సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ నున్నా అనూరాధ పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ప్రభుత్వ పాఠశాలలు, అందులో విద్యాభ్యాసం చేస్తున్న పేద విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని,విద్యాం జలి కార్యక్రమంలో నమోదు చేసుకుని పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కో – ఆర్డినేటర్ డాక్టర్ నున్నా అనూరాధ పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బసిని కొండలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమ వుతున్న విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించేందుకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోపీనాథ్ ముందుకు వచ్చిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఏపీసీ ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభివృద్ధికి సహకారం అందించిన దాతను అభినందించారు.అనంతరం ఏపీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు,విద్యార్థుల అభివృద్ధికి విరివిగా సహాయ,సహకారాలు అందించి బడుల్లో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన వందలాది రకాల సేవలను స్వచ్ఛందంగా అందించవచ్చని,సేవలందించిన వారికి కేంద్ర ప్రభుత్వం ధ్రువపత్రం అందజేస్తుందని తెలిపారు. బసినికొండ ఉన్నత పాఠశాలలో పబ్లిక్ పరీక్షల వరకు సాయంత్రం అల్పాహారం అవసరాన్ని గుర్తి ంచి దాత ముందుకు రావడం,పాఠశాల యాజ మాన్యకమిటీ పూర్తి సహకారం అందించడం మిగతా వారికి స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులకు సూచించారు.పబ్లిక్ పరీక్షలకుఎలాసన్నద్ధం కావాలి ,పరీక్షలసమయంలోఒత్తిడికి లోనుకాకుండా ఎలా వ్యవహరించాలి,ఈ సమయంలో ఆరోగ్య పరిరక్షణ ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రఘు,మధుసూదన,సమగ్ర శిక్షా సీఎంఓకరుణా కర్, ఏంఈఓలు,ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మెరిసిన భాషితా యాదవ్

### – 99.46 పర్సంటైల్ సాధించిన మదనపల్లె విద్యార్థిని



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నేషనల్‌టెస్ట్ ఏజెన్సీ (ఎన్టీఏ) విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ – 2026 ఫలితాలలోఅన్నమయ్య జిల్లా కేంద్ర మైన మదనపల్లె పట్టణానికి చెందిన భాషితా యాదవ్ సత్తా చాటింది. 99.46 పర్సంటైల్ సాధించి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. ప్రస్తుతం తిరుపతిలోని అమరావతి ఐఐటీ – జెఈఈ అకాడమీలో ఇంట ర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదు వుతున్న విద్యార్థిని ఈ ప్రతిష్టాత్మక ఫలితాన్ని సాధించడం విశేషం. బాషిత యాదవ్ రాష్ట్ర యాదవ సంఘం ఏపీ అధ్యక్షులు,ప్రముఖ న్యాయ వాది,వైసీపీ స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ తుర్లు ఆనంద్ యాదవ్ కుమార్తె.ఈ సందర్భంగా ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ తన కుమార్తె జెఈఈ మెయిన్స్ ఫలితాల లో ఇంతటి గొప్ప విజయం సాధిం చడంగర్వంగా ఉందన్నారు . చిన్న తనం నుండి చదువుల పట్ల ఎంతో ఆసక్తి చూపేదని,ఒత్తిడి గురికాకు ండా స్వేచ్ఛగాచదవాలని తాము సూ చించామని ఇదే తన విజయ రహస్య మన్నారు. ఇదేస్ఫూర్తితోచదివి జెఈఈ అడ్వాన్సుడ్‌లో అత్యుత్తమ పర్సం టైల్ సాధించి జాతీయస్థాయి లో ప్రసిద్ధిగా ంచిన ఐఐటి, ఎన్ఐటి లకుఎంపిక కావాలని ఆకాంక్షించారు. భాషిత యాదవ్‌కిపట్టణ ప్రముఖులు, కుటుం బ సభ్యులు, అధ్యాపకులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రజలు సహకరించాలి

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్** : చింతకొమ్మదిన్నె మండలంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని మండలఅభివృద్ధి అధికారి విజ్ఞప్తి చేశారు.ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించి, అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సర్వే ప్రధాన లక్ష్యం కుటుంబాలకు యూనిక్ ఫ్యామిలీ ఐడి కల్పించడం, ప్రభుత్వానికి ఖచ్చితమైన కుటుంబ డేటా సిద్ధం చేయడం మరియు సంక్షేమ పథకాల వేగవంతమైన అమలుకు దోహదపడడం అని పేర్కొన్నారు. సర్వే అధికారులుగ్రామాలు,పట్టణాల్లోప్రతిఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు సహకరించాలని కోరారు. హౌస్ టాక్స్ రసీదు, వాటర్ టాక్స్ రసీదు, ఎలక్ట్రిసిటీ బిల్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఆదాయ ధృవీకరణ పత్రాలు తదితర సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచి, సరైన మరియు పూర్తి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి కుటుంబం బాధ్యతగా స్పందించి సర్వేకు సహకరిస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజ మైన లబ్ధిదారులకు చేరుతాయని ఎంపీడీఓ తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతం కావడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## రైతుల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషి ప్రశంసనీయం

### దువ్వూరు సహకార సంఘము అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం రైతాం గం , ప్రజల సంక్షేమమే ధ్యేయం గా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాటుపడు తున్నారని దువ్వూరు సహకార సంఘం అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డి ప్రశంసించారు.బుధవారం అయన మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పట్టుబట్టి అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కోసం దాదాపు 36 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి రైతు బాంధవుడిగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తి అయితే కర్నూలు, కడప జిల్లాల్లో వేలాది ఎకరాలలో రెండు పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. మైదుకూరు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రుణం తీర్చుకోలేనిది అని రామమోహన్ రెడ్డి అన్నారు.

సూర్య | KADAPA కడప జిల్లా | ANNAMAIAH అన్నమయ్య జిల్లా
గురువారం 19 ఫిబ్రవరి 2026


## మహాశివరాత్రి సందర్భంగా బద్వేల్ ఆర్టీసీ డిపోకు రూ. 16.8100 లక్షల ఆదాయం..!

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ ఆర్టీసీ రోడ్డు రవాణా సంస్థ డిపోగు ఆర్టీసీ డిఎం నిరంజన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా బద్వేల్ పట్టణము నుంచి దాదాపుగా భక్తులను శివ క్షేత్రాలు దర్శించుకునేవి విలువ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు శివ క్షేత్రంలోని గుడియాందు దైవ దర్శనం చేసుకున్న భక్తుల ద్వారా బద్వేల్ ఆర్టీసీ డిపోకు దాదాపుగా 16 లక్షల 81 వేల 913 రూపాయలు ఆర్టీసీకి ఆదాయం వచ్చింద ని ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. ఆర్టీసీకి ఏ ఏ మార్గాన ఆదాయ వనరులులంకములను దర్శించుకున్న భక్తుల ద్వారా లంక మల్ల ఆర్టీసీ సర్వీస్ ద్వారా ఆదాయం 8,93,221 ,

### మలేంకొండ క్షేత్రం ద్వారా ఆర్టీసీ బస్సు ఆదాయం రూ.4,89,456

బ్రహ్మంగారిమఠం ఆర్టీసీ బస్సు ఆదాయం 1,65,795 నారాయణ స్వామి మఠం ఆర్టిసి బస్సు సర్వీస్ ఆదాయం 1,33,433 నాలుగు సర్వీస్ల ద్వారా దాదాపుగా 16 లక్షల 81, 913 రూపాయలు. వచ్చిందని ఆర్టీసీ డిఎం నిరంజన్ తెలిపారు. మధ్య ఆర్టీసీ డిపో ద్వారా వేసిన సర్వీసులను భక్తులు సకాలంలో వినియోగించడం వల్ల వారిద్వారా ఆర్టీసీకి ఆదాయం వచ్చిందని అదేవిధంగా ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు సమన్వయంతో భక్తులను పుణ్యక్షేత్రాలకు చేరవేయడంతో ఆర్టీసీ సిబ్బంది సహాయ సహకారంతోనే ఇంతటి లాభాలను ఆర్టీసీ డిపో కి రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టీసీ డిపో ఆదాయం వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి కూలీలకు పోస్ట్ ఆఫీస్‌లో అకౌంట్ చేయబడును

### - ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ



దువ్వూరు, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అకౌంట్ లేనివారికి తమ సమీపంలోని పోస్ట్ ఆఫీస్ నందు అకౌంట్ చేయబడునని మండల ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారము స్థానిక ఎంపీడీవో సభ భవనంలో జరిగిన క్షేత్ర సహాయకులు సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఏపీఓ లక్ష్మీనారాయణ, పోస్టల్ మేనేజర్ పాల్గొని పోస్టల్ పథకాల గురించి వివరించడం జరిగినది, శ్రామికుల కు సంబంధించిన అకౌంట్ కూడా ఓపెన్ చేస్తామని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### - ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కడప జిల్లా 12వ జిల్లా మహాసభ ఈనెల 22న జరగనున్న బహిరంగ సభ జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ చాంద్ భాష పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఉద్యోగుల కార్మికుల హక్కుల కోసం ,సంక్షేమం కోసం ఉద్యోగ భద్రతా సామాజిక భద్రత వంటి అనేక అంశాల పైన పోరాటాలు చేసి చట్టబుద్ధమైన హక్కులు సాధించమని తెలిపారు . కార్మికులను బానిసలుగా చేసే కొత్త నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని , స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు అందించాలని , కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కొత్త కార్మిక చట్టాల వలన కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేదని ఉద్యోగ భద్రత సామాజిక భద్రత లేకపోవడంతో పాటు పని గంటలు, పని దినాలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ లో సభ్య దేశంగా ఉండి తీర్మానాలన్నింటిలో సంతకాలు చేసి చట్టాలను విధానాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందన్నారు . కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం సంక్షేమం కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం నాయకులు సభ్యులు ఈశ్వరమ్మ , పి భారతి, సి సరస్వతి, కే గంగమ్మ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## మిట్స్ వర్శిటీలో నూతన ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సుపై ప్రోటోథాన్



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు మిట్స్ ఐఐసి వారి ఆధ్వర్యంలో బుధవారం కృత్రిమ మేధస్సు , నూతన ఆవిష్కరణలకు సంబంధించిన మోడళ్లపై ప్రోటోథాన్ - 2026 హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బెంగుళూరుకు చెందిన ఎల్.టి.ఐ కంపెనీ నందు ప్రాజెక్ట్ లీడుగా పనిచేస్తున్న బావాజీ దొరగింటి , కెల్లనోవా సంస్థ నందు రెవిన్యూ గ్రోత్ మేనేజిమెంట్ విభాగానికి చెందిన జయశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బావాజీ దొరగింటి మాట్లాడుతూ నూతన టెక్నాలజీ పై ఆవిష్కారణలు చేయాలన్నారు.ప్రపంచ వ్యాప్తంగా దిగ్గజ టెక్ కంపెనీలతోపాటు చిన్నచిన్న సంస్థలు ప్రస్తుతం ఉన్న నూతన టెక్నాలజీలో మెరుగైన పరిశోధనలతో నూతన ఆవిష్కరణలను చేస్తున్నాయని విద్యార్థులు వాటి పై దృష్టి పెట్టాలన్నారు.నేటి ప్రపంచంలో మనం చూస్తున్న వేగవంత మైన పురోగతి వెనుక సాంకేతికతలో ఆవిష్కరణలు, పరిశ్రమలను విప్లవాత్మకంగా మార్చడం,ప్రపంచ సవాళ్లను పరిష్కరించడం మొదలైనవి సాంకేతిక ఆవిష్కరణ పురోగతికి మూలస్తంభంగా చెప్పుకోవచ్చునన్నారు.సాంకేతిక ఆవిష్కరణ అనేది సామర్థ్యాన్ని పెంచి,సమస్యలను పరిష్కరించే విధంగా కొత్త అవకాశాలను సృష్టించేదన్నారు.సంచలనాత్మక ఆవిష్కరణలకు మాత్రమే పరిమితం కాకుండా ఇప్పటికే ఉన్న సాధనాలు,సిస్టమ్‌లు మరియు ప్రక్రియలకు పెరుగుతున్న మెరుగుదలలను టెక్నాలజీ ఇన్నోవేషన్ ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు.మన ఆర్థిక వృద్ధి,మెరుగైన జీవన నాణ్యత, పర్యావరణ సుస్థిరత మొదలైన వాటిపై ప్రభావితం ఉంటుందన్నారు. టెక్నాలజీ ఆవిష్కరణలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,పునరుత్పాదక శక్తి,బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఇఓటి) మొదలైన రంగాలలో ఎక్కువగా జరుగుతున్నాయని, విద్యార్థులు వాటిపై దృష్టి పెట్టాలన్నారు.ప్రయోగాలు చేయడానికి మరియు సృష్టించడానికి విద్యార్థులకు జ్ఞానం,సాధనాలు మరియు ప్లాట్‌ఫారమ్‌లను అందించడంలో మరియు ఆవిష్కరణలను పెంపొందించడంలో మిట్స్ విద్యా సంస్థ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నదని,ఇలాంటి హ్యాకథాన్‌లు, పరిశోధన కార్యక్రమాలు టెక్నాలజీ పరంగా విద్యార్థులను శక్తివంతం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోటోథాన్ లో స్మార్ట్ ఎడ్యుకేషన్ అండ్ ఎడ్‌టెక్,స్మార్ట్ హెల్త్‌కేర్ అండ్ వెల్‌బీయింగ్,స్మార్ట్ సిటీస్ అండ్ అర్బన్ ఇన్నోవేషన్,అగ్రికల్చర్ అండ్ రూరల్ ఇన్నోవేషన్,ఇండస్ట్రీ 4.0 అండ్ ఆటోమేషన్,సస్టైనబిలిటీ అండ్ క్లైమేట్ యాక్షన్ వంటి ఆరు ప్రధాన అంశాలపై పోటీలు నిర్వహిం చబడగా,పరిమిత కాలవ్యవధిలో విద్యార్థులు సృజనాత్మకత,జట్టు భావం,సమస్య పరిష్కార నైపుణ్యం , సాంకేతిక ప్రావీణ్యాన్ని ప్రతిబింబించే వినూత్న ప్రోటోటైప్‌లను అభివృద్ధి చేసి తమ ప్రతిభను చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.చోక్కానాథన్,కో-కోఆర్డినేటర్ టి.పవన్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షా కాలంలో... జాగ్రత్తలు తప్పనిసరి

### - విద్యార్థులు చదువుతో పాటు ఇవి పాటించాలి..

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వేసవి ఎండల తాపం పెరుగుతోంది.. విద్యార్థులకు ఆ వేడిని మరింత పెంచడానికి పరీక్షలు ఉండనే ఉన్నాయి! ఒక పక్క అవిశ్రాంతంగా సాగే సన్నద్ధత, మరోపక్క భగభగ మండే సూర్యుడి నడుమ నలిగిపోకుండా ఉండాలంటే... వాతావరణానికి తగినట్టు చక్కని జాగ్రత్తలు తీసుకుంటూ ప్రిపేర్ అయితే సరి! ఏదన్నా పనిలో ఉంటే విద్యార్థులు నీళ్లు తాగడం కూడా మర్చిపోతుంటారు. ముఖ్యంగా ఇలాంటి పరీక్షల సీజన్లో మరీనూ. కానీ అలా అస్సలు చేయొద్దు. శరీరానికి తగిన మోతాదులో ద్రవాలు అందకపోతే డీహైడ్రేషన్, యాంగ్జైటీ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. అందుకే ఎంత ఒత్తిడిలో ఉన్నా పుస్తకాల పక్కనే నీళ్ల సీసా ఉంచుకుని తాగుతూ ఉండటం, సమయాన్నిబట్టి పండ్ల రసాలు, గ్లూకోజ్, బార్లీ వంటివి తీసుకోవడం చేయాలి.



చాలామంది విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లేటప్పుడు ఆకర్షణీయమైన దుస్తులు ధరించాలనే ఆలోచనతో సౌకర్యంగా లేనివి కూడా వేసుకుంటూ ఉంటారు. కానీ అలా చేయడం వల్ల మరింత వేడిమి బారిన పడతారు. ఈ సమయంలో పలుచని, తేలికైన, సౌకర్యంగా ఉండే కాటన్ దుస్తులు, తేలికపాటి రంగులు ధరించడమే మేలు. వేసవిలో శారీరక వ్యవస్థలన్నీ నెమ్మదిగా పనిచేస్తుంటాయి. ఇలాంటప్పుడు జీర్ణమయ్యేందుకు అధిక సమయం తీసుకునే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం అంత మంచిది కాదు. తేలికగా అరిగిపోయే ఆహారంతోపాటు తాజా పండ్లు, కూరగాయలు తినాలి. వేపుళ్లు, అనారోగ్యకరమైన చిరుతిళ్లకు దూరంగా ఉండాలి. వీలైనంత వరకూ ఇంట్లోనే చదువుకోవడం, బయటకు వెళ్లాల్సి వచ్చినా మిట్టమధ్యాహ్నాలు తిరగకపోవడం మంచిది. గొడుగు, టోపీ వంటివి వాడటం ఉత్తమం. సాధారణంగా చుట్టూ ఉన్న వాతావరణం మన మూడ్ను ప్రభావితం చేస్తూ ఉంటుంది. అందుకే బాగా చలి వేస్తున్నప్పుడు బద్ధకంగానూ వేడిమి ఎక్కువగా ఉన్నప్పుడు ఆందోళనగానూ అనిపిస్తుందని చాలా పరిశోధనల్లో తేలింది. అయితే వేసవిలో పరీక్షలకు ప్రిపేర్ అవ్వడం తప్పదు కాబట్టి వీలైనంత వరకూ ఉదయం, సాయంత్రం, తెల్లవారుజాము సమయాల్లో... ప్రశాంతంగా అనిపించే చోట చదువుకోవడానికి కూర్చోవడం మంచిది. ఇలాచేస్తే చదివింది ఎక్కువ గుర్తుంటుంది కూడా.

## భక్తిశ్రద్ధలతో భస్మ బుధవారం..

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక రామేశ్వరం లో ఉన్న సిఎస్ఐ చర్చి నందు భస్మ బుధవారం రెవరెండ్ డాక్టర్ జాకబ్ ఫ్రాంక్ నిర్వహించారు. భస్మం బుధవారం తర్వాత 40 రోజులు ఏసుక్రీస్తు శ్రమల పొందుతాడని 40 రోజులకు ముందు భస్మ బుధవారం తర్వాత మొదలయ్యే 40 రోజులు ఉపవాసలతో భక్తులు ప్రార్ధనలు చేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి దైవ సందేశాన్ని అందించారు. ఈ ఆరాధనల భక్తి గీతాలు ఆలపించి భక్తులందరికీ బూడిదతో నుదుటిపైన శిలువ గుర్తు వేసి జాకోబ్ ఫ్రాంక్ ప్రార్థనలు చేశారు. సంఘస్తులు సంఘ పెద్దలు యవనస్తులు ఈ ఆరాధన పాల్గొన్నారు.



# అలుపెరుగని పోరాటం చేసి అలగనూరును సాధించిన ఎమ్మెల్యే పుట్టా ..

మైదుకూరు మేజర్ న్యూస్: అలగనూరు రిజర్వాయర్ ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాలో ఉన్న ఒక ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టు. ఇది గోరక్కల్లు, బ్రహ్మంసాగర్ ప్రాజెక్టులతో పాటు తెలుగు గంగ ప్రాజెక్టులో భాగంగా ఉంది. ఈ ప్రాజెక్టు రెండు జిల్లాల సాగునీటి అవసరాలను తీరుస్తుంది.

తెలుగు గంగ ప్రాజెక్టులో భాగంగా, శ్రీశైలం నీటిని నిల్వ చేసి సాగునీటిని అందించే కీలక ప్రాజెక్టు.ఈ రిజర్వాయర్ స్థానిక వ్యవసాయానికి, ముఖ్యంగా పొడి ప్రాంతాలకు సాగునీరు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

అసలు ఎవరూ పట్టించుకోని అలగనూరు రిజర్వాయర్ ను శోధించి వెలుగులోకి తెచ్చిన నేత పుట్టా సుధాకర్ యాదవ్.కడప జిల్లా అభివృద్ధి పై సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కలెక్టర్ అలగనూరు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనను సీఎం చంద్రబాబు ఆమోదించడంతో అలగనూరు కు మోక్షం లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆళ్లగడ్డ, ప్రొద్దుటూరు, మైదుకూరు ,కమలాపురం, కడప నియోజకవర్గాల్లో 90 వేల ఎకరాలకు సాగు, తాగునీరు అందనుంది.

పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో ప్రభుత్వం నుండి 36.26 కోట్ల రూపాయల మంజూరుకు అనుమతులు ఇచ్చింది. 1985లో ఎన్టీఆర్ 3.6 కోట్ల తో నిర్మిస్తే నేడు 36.26 కోట్లు తో మరోసారి ప్రాజెక్టు పునరుద్ధరణ జరగనుంది.అలగనూరు రిజర్వాయర్ ద్వారా మూడు టీఎంసీల నీరు రాజోలు చేరుకుని అక్కడినుండి కేసి కెనాల్కు సరఫరా అయ్యేది.నాడు తెలుగుదేశం



పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పురుడుబోసిన అలగనూరు నేడు చంద్రబాబు హయాంలో మళ్లీ కలను సంతరించుకోనుంది. సకాలంలో నీరందని రైతుల కోసం, వారి సంక్షేమం కోసం ఇరుకారు పంట కోసం ఏదైనా చేయాలన్న తపనే నేడు సాధ్యమైందని, ఒక్క పనితో ఐదు నియోజకవర్గాల రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం ఆయన సొంతం అని, పార్టీలు శాశ్వతం కాదు చేసిన పని శాశ్వతంగా నిలబడుతుంది అన్న ఆయన నినాదం నేడు అలగనూరు మోక్షానికి నిదర్శనం అని, అసలే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రభుత్వాన్ని అనేక మార్లు ఒప్పించడం వెనక ఆయన కృషి ఎంతో ఉంది అని, కడప కర్నూల్ రెండు జిల్లాల సాగు త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా అలగనూరు రిజర్వాయర్ ఉండనుందని రైతులు, పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## చిన్నారిని హత్య చేసిన నిందితుడి ఆత్మహత్యతో ఆ కుటుంబానికి న్యాయం

### – ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల హర్షం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పసిపాపని చిదిమేసి,తాగునీటి డ్రమ్ములో ముంచి అత్యంత పాశవికంగా హత్య చేసిన కసాయి హంతకుడు కులవర్ధన్ ఆత్మహత్యపై మదనపల్లె స్వచ్ఛంద సేవా సంస్థల కోలియేషన్ ప్రతినిధులు,వెట్టి విమోచన కోలియేషన్ అన్నమయ్య జిల్లా సభ్యులు పత్రికా ముఖంగా హర్షం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా వెట్టి విమోచన కోయిలేషన్ కన్వీనర్ పోర్డ్ లలితమ్మ,కో-కన్వీనర్ పసల చంద్రశేఖర్,ధాత్రి చక్రపాణి,కమిటీ సభ్యులు డాక్టర్ జీవిఎస్ బాబు,కవిత రాణిలతోపాటు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు చిన్నారి రుషిక ప్రియా మృతి విషయంలో హంతకుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకోవడంపై హర్షం వెలిబుచ్చారు.నిండు నూరేళ్ల జీవితాన్ని ఏడేళ్లకే మొగ్గలో తుంచి వేసిన హంతకులను ప్రజాకోర్టులో శిక్షించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్న నిందితుడు పోలీసులకు,ప్రజలకు భయపడి ఆత్మహత్య చేసుకోవడం, చిన్నారితల్లిదండ్రుల ఆత్మఘోష,చిన్నారి ఆత్మశాంతిస్తుందన్నారు.పిల్లలు తల్లిదండ్రులు ప్రతి ఇంటిలో బాధ్యతాయుతంగా,కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,ప్రతిచోట చిన్నపిల్లలకు,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ లతోపాటు ఎవరితో ఎలా మెలగాలో తెలియ జేయాలని సూచించారు. ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు తరచూ పిల్లల కోసం సమయం కేటాయించి వారితో గడపడం వలన ప్రతిరోజు వారి జీవితంలో జరుగుతున్న అన్ని విషయాలను తెలుసు కోవడం,తద్వారా పిల్లలను అప్రమత్తం చేయవచ్చునన్నారు. ఈ ఘటనలో పోలీస్ శాఖ చాలా సమర్థవంతం గా,చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు.పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## 14వ జాతీయ పారా సిట్టింగ్ వాలీబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన అలుసూరి శివకోటి




**నందలూరు మేజర్ న్యూస్ :** ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్లోని మీరట్ నగరంలో జరగనున్న లిపారా సిట్టింగ్ వాలీబాల్‌లి పోటీలకు ఆంధ్ర రాష్ట్రం నుండి వైయస్సార్ కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం,నందలూరు మండలానికి చెందిన అలుసూరి శివకోటి ఎంపికైనట్లు పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బోర్డు వారు తెలపడం జరిగింది.ఈనెల 9 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా గోపాలపట్నం లోని ఙూూ ఇండోర్ స్టేడియం నందు జరిగిన పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో అత్యద్భుతమైన ప్రదర్శన కనబరిచి, కడప జిల్లా తరపున జిల్లా పారా సిట్టింగ్ వాలీబాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి, జాతీయ స్థాయికి ఆంధ్ర రాష్ట్ర జట్టు తరఫున ఎంపిక కావడం జరిగిందని శివకోటి తెలియజేశారు.ఈ సందర్భంగా నందలూరు మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోటి ఆయన మాట్లాడుతూ, పారా వాలీబాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బోర్డు వారు తనను రాష్ట్ర జట్టు తరఫున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## రికార్డులు లేని వాహనదారులకు జరిమానా : ఎస్సై

కలసపాడు మేజర్ న్యూస్ : ఓబులాపురం క్రాస్ రోడ్డు దగ్గర కలసపాడు ఎస్సై సుభాన్ , సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనాలను పై చలానాలు విధించడం అయినది. . ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున కానిస్టేబుల్ సుభాన,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



కనిపించిన నెలవంక.

## నేటి నుండి పవిత్ర రంజాన్ ప్రారంభం...



పెద్ద తిప్ప సముద్రం, మేజర్ న్యూస్ : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులందరికీ నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం నెలరోజుల పాటు రంజాన్ ఉపవాసాలు దీక్షలు ప్రార్థనలు ప్రారంభమవుతాయి. అయితే ఈ రంజాన్ మాసం గత 31 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి నెలలో ఈ పవిత్ర రంజాన్ పండుగ రావడం విశేషం. 1995 ఫిబ్రవరి 1వ తేదీన అప్పట్లో మొదటిసారిగా ఈ రంజాన్ మాసం వచ్చింది రెండవసారి ఈ ఫిబ్రవరి లో వచ్చిందని ముస్లిం మత పెద్దలు అంటున్నారు. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ నెల రోజులు మొత్తం గడుపుతారు. ముఖ్యంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు (రోజా)ను పాటిస్తారు. నెల రోజులు పాటు క్రమం తప్పకుండా ముస్లింలు ఖురాన్ చదువుతూ ఎంతో పవిత్రంగా నిమగ్నమైతారు. ముస్లిం సోదరులు ప్రభుత్వ ఉద్యోగం చేసే వారికి 1గంట ముందుగానే తమ ఇండ్లకు వెళ్లే విధంగా ప్రభుత్వం ఆదేశాలను జారీచేసి గుడ్ న్యూస్ చెప్పింది. ఆకాశంలో చంద్రుడు కనిపించడంతో నేటి నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది.

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రత్యేకంగా దర్శించుకున్న అఘోరాలు

### – వై జంక్షన్ వద్ద ఆధ్యాత్మిక వాతావరణం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన,మదనపల్లె పట్టణం,పుంగనూరు రోడ్డులోని వై - జంక్షన్ వద్ద శ్రీకృష్ణదేవరాయల కూడలిలో ప్రతిష్ఠించబడిన విజయనగర సామ్రాజ్య మహామహులు శ్రీకృష్ణదేవరాయలవారి విగ్రహాన్ని బుధవారం ఆఘోర సంప్రదాయానికి చెందిన పూజ్య స్వామీజీలు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీలు ప్రత్యేక పూజలు,మహామంగళహారతి నిర్వహించి రాజాధిరాజులైన శ్రీకృష్ణదేవరాయల ధర్మపాలన,దేశభక్తి,సనాతన సంస్కృతి పరిరక్షణలో వారి అపార సేవలను స్మరించారు.రాజధర్మాన్ని స్థాపించి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహారాజును స్మరించుకుంటూ దేశ శ్రేయస్సు,ప్రజల ఆయురారోగ్య ఐశ్వర్యాల కోసం ప్రార్థనలు చేశారు.ఆఘోర స్వాముల ఆశీర్వచనాలతో ఆ ప్రదేశం ఆధ్యాత్మిక చింతనతో నిండిపోయింది.భక్తులు భక్తి భావంతో పాల్గొని ధర్మ పరిరక్షణకు సంకల్పం చేశారు.ఈ పుణ్య దర్శనం సమాజంలో సత్యం,నీతి,ధర్మం,సేవాభావం మరింత విస్తరించాలని స్వామీజీలు ఆకాంక్షించారు.

## తాండాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

### – టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తాండాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఎవిఎస్,ఎపీఎస్ జాతీయ అధ్యక్షులు బుక్కే మనోహర్ నాయక్ పేర్కొన్నారు.బుధవారం ఆయన తంబళ్లపల్లి నియోజకవర్గం రామానాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రామా నాయక్ తాండ,బండ క్రింద తాండ,దట్టే నాయక్ తాండ గ్రామాలలో పర్యటించారు.ఇందులో భాగంగా రామానాయక్ తాండలో మారెమ్మ తల్లి,సఫలమ్మ తల్లి ఆలయాలకు నీటి పైపులైన్,కుళాయిల ఏర్పాటుకు గుడి దగ్గరికి వెళ్లి రూట్ ప్లాన్ పరిశీలించారు.గుడి దగ్గర వచ్చే భక్తులకు త్వరగా నీటిసమస్య లేకుండా త్వరలోనే పనులు చేపట్టాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఊరికి తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.గ్రామాలలో విధులలో పరిశుభ్రం ఉండేలా చూడాలని రామా నాయక్ తండా ప్రభుత్వ గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రసన్న లక్ష్మీతో చర్చించారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బి.మోహన్ నాయక్,బూత్ కమిటీ కన్వీనర్ దేవేంద్ర నాయక్, టిడిపి నాయకులు నారాయణ నాయక్,తులసి నాయక్, రవీంద్ర నాయక్ గోపాల్ నాయక్,కన్నయ్య నాయక్ పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

### – కడప మాజీ మేయర్ సురేష్ బాబు



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత చల్లని దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అమ్మ ఆశీస్సులతో మంచి వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని కడప మాజీ మేయర్ సురేష్ బాబు ఆకాంక్షించారు. బుధవారం గంగమ్మ దేవత అమ్మ వారిని అయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాజీ మేయర్ సురేష్ బాబు కు దుస్సలువాళ్ళతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, ఉన్నారు.



## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మేయర్ పాక సురేష్

కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప నగరంలోని 27వ డివిజన్ గౌస్ నగర్ నందు బుధవారం సీసీ రోడ్ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలో అనేక డివిజన్లో సిసి రోడ్లు నిర్మించేందుకు ఎంపీ లార్డ్స్ లో అవినాష్ రెడ్డి కోటి రూపాయలు నిధులు ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగా గౌస్ నగర్ నందు 27వ డివిజన్ లో నాలుగున్నర లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని తెలిపారు. గౌస్ నగర్ నందు రోడ్లు లేవని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జహీర్ ఎంపీ దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే మంజూరు చేయడం శుభ పరిణామం అన్నారు. గతం లో రెండు మూడు సార్లు భూమి పూజ చేసినప్పటికీ టెక్నికల్ కారణాల వలన రద్దయిన ఈ రోడ్ పనులు ఎంపీ నిధులలో ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు.రంజాన్ మాసం ప్రారంభానికి ముందు రోజు భూమి పూజ నిర్వహించడంతో అక్కడ ప్రజలు ప్రత్యేక ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈ ప్రభాకర్ ని మేయర్ ఆదేశించారు.స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్య లను మేయర్ దృష్టి కి తీసుకురాగ వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శంషీర్ , బాలస్వామి రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు వాసు , ఖాదర్, అలీ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - మోడల్ స్కూల్ శెట్టిపల్లి హైస్కూల్లో 10 విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

### - ఎన్టిఏ అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు

సంబేపల్లి మేజర్ న్యూస్ : మార్చిలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండలంలో జిల్లాలో 100% ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాస్ రాజు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం సంబేపల్లి మోడల్ స్కూల్ శెట్టిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో పట్టుదలతో చదవాలన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చాలా కష్టపడి విద్యార్థులకు బోధన చేస్తున్నారు. శెట్టిపల్లి హై స్కూల్ హెడ్మాస్టర్ సొంత నిధులతో పాఠశాల ముళ్ళపోదలను, గుట్టలను తొలగించి చదును చేసారన్నారు.పాఠశాల ప్రహారికి కూడా కావలసిన నిధులను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సాయి శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడి నూ టికి నూరు శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా కష్టపడాలని అలాగే భవిష్యత్తులో బాగా చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు దాతలు సహకరించాలన్నారు. సంబేపల్లి మోడల్ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు ఆటపాటలతో విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు విందు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నోబుల్ టీచర్స్ అసోషియన్ (ఛీూా) జిల్లా అధ్యక్షులు నల్లమల రామాంజులు. ఛ్బ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి ఆర్జెయుపి జిల్లా అధ్యక్షులు సిద్దయ్య ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సీతారామయ్య కుల శేఖర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ధనుంజయ రెడ్డి ఆ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్‌లో ఓ యువత మేలుకో..

### - మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - సిఐ విశ్వనాథ్ రెడ్డి

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ విశ్వనాథరెడ్డి అన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. కడప కళా జాగృతి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజం పట్ల మంచిగా వ్యవహరించాలని అన్నారు. యువత ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా టీనేజ్ యువత సులభంగా చెడు అలవాట్లకు లోను అవుతుండటం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగ మురళి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి రిషిక ప్రియా కుటుంబానికి అండగా నిలిచిన శ్రీరామ్ చినబాబు..

## - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిపై ప్రజల ప్రశంసలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చిన్నారి రిషిక ప్రియా దారుణ హత్య విషయంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు చేసిన కృషిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.రిషిక ప్రియా ఉన్మాది కులవర్ధన్ చేతిలో దారుణ హత్యకు గురైందన్న సమాచారం అందుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి ధైర్యంగా నిలబడ్డాడు.రిషిక ప్రియా తల్లిదండ్రులకు అండగా ఉండి ధైర్యం చెప్పారు.ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు. అయితే ఈ చిన్నారి హత్యను జీవించుకోలేక స్థానిక నీరుగట్టువారిపల్లి ప్రజానీకం ఆగ్రహానికి లోనయ్యారు.చిన్నారిని అత్యాచారం చేసి అతిదారుణంగా హత్యచేసిన నిందితుడు కులవర్ధన్ ను ఎన్ కౌంటర్ చేయాలని కోరుతూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నారి ఇంటిముందు సుమారు రెండు గంటలపాటు వేలాది మందితో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో చినబాబు అక్కడే ఉండి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పారు. రిషిక ప్రియా తల్లిదండ్రులు గోపీనాథ్,స్వర్ణలత దంపతులతో సంఘటన స్థలంలోనే హోంమంత్రి వంగలపూడి అనితతో ఫోన్లో మాట్లాడించారు.మీ కుటుంబానికి ప్రభుత్వం నుండి అన్నివిధాలుగా సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.అయినా అక్కడున్న జనం కోపాన్ని అడ్డుకోలేకపోయారు.వేలాది మందితో ర్యాలీగా వెళ్లి అన్నమయ్య సర్కిల్ వద్ద నాలుగు రోడ్లను దిగ్బంధం చేశారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాహన రాకపోకలను అడ్డుకున్నారు. తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం,బెంగళూరు నగరాలకు వెళ్లే వాహనాలను ఎక్కడికక్కడ స్తంభింపజేశారు.అక్కడ కూడా నిరసనకారులతో కలిసి చినబాబు సాయంత్రం వరకు గడిపారు. నిరసనకారులు ఏమాత్రం శాంతించలేదు.పరిస్థితి విషమించడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి చినబాబు తీసుకెళ్లారు.స్పందించిన




సీఎం,మంత్రి నారా లోకేష్ డీఐజీ కోయ ప్రవీణ్ కు ఫోన్ చేసి మదనపల్లిలో ప్రశాంతత వాతావరణాన్ని నెలకొల్పాలని ఆదేశించారు.డిఐజి కోయ ప్రవీణ్ తోపాటు,కడప ఎస్పి నచికేత్ విశ్వనాథ్ మదనపల్లికి చేరుకున్నారు.ఆందోళన చేస్తున్న వారితో సంప్రదింపులు జరిపారు.నిందితుడు కులవర్ధన్ ను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.చినబాబు కూడా వారికి భరోసా ఇచ్చారు.దీంతో శాంతించిన నిరసనకారులు ఆందోళనను విరమింప చేశారు.చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు.మళ్లీ ఆసుపత్రి వద్ద చిన్నారి తరపున పెద్దఎత్తున ఆందోళన చేశారు.పోలీసులు చినబాబు సహకారంతో ఆందోళనను అదుపు చేసేలా చర్యలు తీసుకున్నారు.రాత్రి ఏమి జరిగిందో తెలియదు కానీ నిందుతుడు కులవర్దన్ అంగళ్లు సమీపంలోని కనసానివారిపల్లి చెరువు వద్ద శవమై తేలియాడుతూ కనిపించారు.దీంతో ఒక్కసారిగా మదనపల్లిలో సంతోషాన్ని కలిగించింది,ఉదయం నుండి రాత్రి వరకు రిషిక ప్రియా కుటుంబానికి అండగా ఉన్న శ్రీరామ్ చినబాబును ప్రతి ఒక్కరూ అభినందించారు.

## గుట్టు చప్పుడు లేకుండా ఉపాధి సామాజిక తనిఖీ చేయడంలో ఆంతర్యం ఏంటి..? సిపిఎం




కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీలు చేపట్టడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి లాజరస్ మండల ఆవాజ్ కమిట నాగూర్ వలి పేర్కొన్నారు. ఒక సామాజిక తనిఖీ చేసేటప్పుడు ప్రతి గ్రామంలో డప్పు ద్వారా దండోరు వేపించి ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉపాధి హామీ ఎపిఓ కు ఉంటుంది. అయితే ఇవన్నీ వదిలేసి ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తనిఖీలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు సమాచారం ఇస్తే వీరు చేసిన అవినీతి బాగోతాలు బయటకు వస్తాయని భయపడుతున్నారాని సిపిఎం కార్యదర్శి ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇవి బయటకు వస్తుందనే ఉద్దేశంతో గుట్టు చప్పుడు కాకుండా మండల ఏపీఓ చేతివాటం ప్రదర్శిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి అన్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ప్రతి గ్రామంలో ప్రజలకు తెలిసేలా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాంటప్పుడే జరిగిన సమస్యలను మండల స్థాయిలో నిర్వహించే సామాజిక తనిఖీలు ఫిర్యాదులు వస్తాయని ఆయన అన్నారు. ప్రజలకు ఏటు వంటి సమాచారం ఇవ్వలేదంటే ఉపాధి హామీలో 100% అవినీతి జరిగిందని అర్థమవుతుందన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులే ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి ఉపాధి హామీలో జరిగిన అవినీతిని బయటపెట్టాలని సిపిఎం డిమాండ్ చేశారు.

## పీలేరులో పెట్రేగిన కాల్ మణులు ఇటుక బట్టీ కార్మికులపై దాడి



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరులో కాల్మణులు పెట్రేగి పోయారు దాదాపు పదిమంది కాల్మణులు వెంట రౌడీల గుండాలను వెంటబెట్టుకొని ఇటుకల బట్టిలో పనిచేసే కార్మికులపై దాడి చేసి తీవ్ర రక్త గాయాలు చేశారు. వివరాల్లోకి వెళితే పీలేరు పట్టణంలోని గాండ్లపల్లి సమీపంలో ఉన్న ఇటుకలు తయారు చేసే చిన్న పరిశ్రమలో శ్రీరామ్ అశోక్ అన్నదమ్ములు రోజువారి కూలీలుగా పనిచేస్తూ కుటుంబీకులను పోషించుకుంటున్నారు కుటుంబాల అవసరాల నిమిత్తం సదుం లో ఉండే మాబు అతని కుమారుడు ఇమ్రాన్ అనే వ్యక్తుల వద్ద 3 లక్షల రూపాయలు తీసుకున్నారు. అయితే అన్నదమ్ములు ఇటుకల బట్టిలను తయారు చేస్తూ వచ్చే కూలీలో 10 రూపాయలతో వడ్డీ చెల్లిస్తూ వస్తున్నారు ఈ నేపథ్యంలో తమకు డబ్బులు రాబట్టాలని సదుం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఒకరినొకరు చేసుకోవడంతో అందులో ఇటుక బట్టి కార్మికులు శ్రీరామ్ అశోక్ లు లక్ష రూపాయలు పోలీసుల సమక్షంలో చెల్లించి కొంత టైమును తీసుకున్నారు. బుధవారం సాయంత్రం ఇటుకల బట్టి వద్ద అప్పు ఇచ్చిన వ్యక్తి బామ్మర్దులు నీలం భాష పూలను, భాష అనే ఇద్దరు పదిమంది వ్యక్తులను తీసుకొని 10 రూ వడ్డీతో మిగతా డబ్బులు ఇవ్వాలని తిడుతూ వారిపై దాడి చేశారు. ఇటుకల బట్టి యజమాని రవి వారించిన ఫలితం లేకుండా పోయింది. దీంతో బాధితులు రక్త తీవ్ర రక్త గాయాలతో ఉన్నప్పుడు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈ మేరకు పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అనధికార లేఔట్‌లు వెయ్యకుండా చర్యలు తీసుకోవాలి : మున్సిపల్ కమిషనర్

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీలోని బుధవారం పట్టణ ప్రణాళిక సిబ్బందితో జరిగిన సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా అనధికారిక లేఅవుట్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని, 30.06.2025 లో ఏర్పడిన అనధికారిక లేఔట్లలో అన్ని ప్లాట్లు 23.04.2026 లోపు క్రమ బద్ధీకరణ అయ్యేలా చర్యలు చేపట్టాలని వార్డు పట్టణ ప్రణాళికా కార్యదర్శులను కమిషనర్ ముని కుమార్ ఆదేశించారు అలాగే ప్రజలు ఎవరు కూడా అక్రమ లేఔట్ లు కొని మోసపోవద్దు అన్నారు అట్టి లేఔట్ లో కొన్న ప్లాట్లకు ఇంటి నిర్మాణ కొరకు అనుమతి మంజూరు చేయబడదని, పురపాలక వారిచే ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరగదని కమిషనర్ అన్నారు.

## మందక్రిష్ణ మాదిగను కలిసిన ధూపం రాజు



**కడప టౌన్, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం దృష్టికి తమ బేడ బుడగ జంగం కుల రిజర్వేషన్ అంశాన్ని తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని బేడ,బుడగ జంగం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూపం రాజు కోరారు.కడపకు వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను బుధవారం ధూపం రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ సమస్య కేంద్రంలో పెండింగ్ లో ఉందన్నారు.అక్కడి బిజెపి నాయకులతో మాట్లాడి మా సమస్య పరిష్కరించే విధంగా చూడాలని మందక్రిష్ణ ను ఆయన విన్నవించారు. ఢిల్లీలో తన వంతుగా బేడ,బుడగ జంగం కులస్థులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని మంద క్రిష్ణ తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికైన శ్రీకృష్ణ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థులు..!
### – ఆర్. నవీన్ డి.చిన్మయీ రెడ్డి

**బద్వేల్ మేజర్ న్యూస్..**విశ్వం ఎడిటేక్ అబాకస్ ఢ వేదిక్ మాథ్స్ వారి ఆధ్వర్యంలో 14 .02.2026 వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల యందు దాదాపు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బద్వేలు నుండి శ్రీకృష్ణ పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చదువుచున్న గుండంరాజు పల్లె కు చెందిన వెంకటసుబ్బయ్య అలాపన దంపతుల కుమారుడు నవీన్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకుని జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా బద్వేలు మార్తోమా నగర్ కు చెందిన నాగేశ్వర్ రెడ్డి తేజస్వినిల దంపతుల కుమార్తె చిన్మయీ రెడ్డి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుజాత మేడం మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే గణితం పై పట్టు సాధించేలా ప్రత్యేక శిక్షణ అందించడం వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అబాకస్ శిక్షణ వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, గణిత వేగం పెరుగుతాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమ తులు కైవసం చేసుకుని, జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, బద్వేలు పట్టణా నికి పేరు తెచ్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం , తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు.




# ఎలుగుబంట్లోయ్.. ఎలుగుబంట్లు..

### – నివారించడానికి తూతూ మంత్రంగా ఫారెస్ట్ అధికారులు, భయాందోళనలతో రైతులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం లోని వైకోట ఓబులవారిపల్లి అనంతరాజుపేట పంచాయతీ నారాయణ రాజు పోడు బొమ్మవరం కాలువ పరిసర ప్రాంతాల్లో , అదే విధంగా గ్రామాల చుట్టు పక్కల ఉన్న గుట్టుల మీద , గుంపుగా ఉన్న పొదల్లో ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు కొంతమంది స్థానిక రైతులు తెలియజేస్తున్నారు. గత మహాశివరాత్రి ముందు రోజులలో ఓబులవారిపల్లె వైకోట ఇద్దరి రైతులను గాయాల పాలైన పరిస్థితులు విధితమే. ఈ విషయం మీద అటవీ శాఖ ప్రభుత్వాధికారులు తూతూ మంత్రంగా కొన్ని పల్లెలకు వచ్చి ప్రజలకు జాగ్రత్తలు చెప్పడమే వాళ్ళ నిదర్శనానికి నిలువుటద్దం. వాటిని ఫారెస్ట్ అధికారులు అడవిలోకి ఏదో ఒక రూపంలో తోలకుండ, వాటిని పట్టి నియంత్రించడానికి ప్రయత్నాలు చేయకపోవడం ప్రజలలో ఒక కొంత అలజడిని రేకెత్తిస్తుంది. ప్రస్తుతానికి బుధవారం మంగంపేట పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం అందింది. కానీ సంబంధిత ఫారెస్ట్ అధికారులు నియంత్రించేటట్లుగా చర్యలు చేపట్టాలని స్థానికంగా ఉండే ప్రజలు కోరారు. ఏది ఏమైనప్పటికీ ప్రతి ఒక్క రోజు ఏదో ఒక ప్రాంతంలో తిరుగుతున్నాయని వాటి గురించి స్థానిక ప్రజలు భయభయంగా మామిడి తోటలలో గాని, బయట తిరిగే దానికి, మేకలు గొర్రెలు, బర్రెలు కాపరులు ఎలుగు బంట్లుకు బయపడి చాలామంది పెద్దగా సాహసం చేయలేక చాలా ఇక్కట్లకు గురౌతున్నారని స్థానికుల సమాచారం కూడా లేకపోలేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.



ఈ భయాందోళనలతో ఉన్న స్థానిక ప్రజలకు , ఫారెస్ట్ అధికారులు వాటి ద్వారా ఇంకొక ఘోరం, ప్రాణం జరకకమునుపే వాటిని ఏదో ఒక రూపంలో నియంత్రించి, ప్రజలకు ఒక భరోసా కల్పించాలని, వాటివల్ల ఇంకొక ముప్పు వాటిల్ల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## ఎంపి పురందేశ్వరి చొరవతో శనగ రైతులకు మద్దతు ధర

**కడప టౌన్, మేజర్ న్యూస్:** రభి సీజన్ లో రాయలసీమ వ్యాప్తంగా శనగ పంట విస్తారంగా సాగు చేసిన రైతులు మంచి దిగుబడి సాగించి దలారుల చేతిలో మోసపోతున్నారు. ఈ పరిస్థితిలో ఎ. పి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగళ శశిభూషణ్ రెడ్డి పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి కి సమస్యను విన్నవించగా వారి కేంద్ర వ్యవసాయ మంత్రి వర్యులు శివరాజ్ సింగ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించి నా ఫెడ్ ద్వారా 94500 మెట్రిక్ టన్నుల శనగల సేకరించి నా ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర క్వింటాకు 58754 రూపాయలకు తీసుకునేందుకు అనుమతి తీసుకువచ్చారు. కావున రైతు సోదరులు దలారుల చేతిలో మోసపోకుండా ఉండాలని కోరడమైనది. రేపటినుండి శనగల సేకరణ రాష్ట్ర మార్ ఫ్రెడ్ ద్వారా సేకరించడం జరుగుతుంది కావున రైతులందరు వ్యవసాయ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరడమైనది.

## జిఎస్టీపై అవగాహన కలిగి ఉండాలి
### – జాయింట్ కమిషనర్ సుమతి




కడప టౌన్, మేజర్ న్యూస్: కడప జిల్లా ఫుడ్ అండ్ హోటల్ అసోసియేషన్ లోని ప్రతి ఒక్కరు జివిస్టి పై అవగాహన కలిగి ఉండాలని గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుమతి అన్నారు. నగరంలోని మానస ఇన్ హోటల్ సమావేశ మందిరం నందు జీఎస్టీ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన మేరకే హోటల్లు,రెస్టారెంట్లకు టాక్స్ లు విధించడం జరుగుతుందన్నారు. ఆ మేరకు తప్పనిసరిగా జివిస్టి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం హోటల్స్ యాజమాన్యాల వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఫుడ్ అండ్ హోటల్ అసోషియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు లయన్ కె.చిన్నప రెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ ఎం.నవీన్, ఉపాధ్యక్షులు ఎస్.ఎం.డి.ఆజాం,సెక్రెటరీ పోతుల వెంకట రామిరెడ్డి, ట్రెజరర్ కానాల కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐటిలో విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

చాపాడు మేజర్ న్యూస్ : ప్రొద్దుటూరు రోటరీ క్లబ్, సిబిఐటి ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. 150 మంది విద్యార్థులు రక్తదానం చేశారని ఇది ఒక ఆదర్శనీయమైన సేవా కార్యక్రమం సిబిఐటి చైర్మన్ విజయ్ చంద్ర రెడ్డి ఆశీస్సులతో నిర్వహించడం విద్యార్థులలోని సామాజిక స్పృహను ప్రస్ఫుటం చేసిందని సిబిఐటి యాజమాన్యం డైరెక్టర్ ఆఫ్ అడ్మిన్ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపల్ శృతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగార్జున అధ్యాపక బృందం విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారవంతమైన సామాజిక సేవ బాధ్యతను నేర్పించడం అభినందనీయమని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి రాజేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురళీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఆనందబాబు, రోటరీ హాస్పిటల్ ప్రెసిడెంట్ ఎంవీఎన్ ప్రభు, సిబిఐటి డైరెక్టర్ ఆఫ్ అడ్మిన్ జి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులలో ఇటువంటి సామాజిక సేవ బాధ్యత కలగడం సంతోషమని 150 మంది రక్తదానం చేయడం గర్వించదగ్గ విషయమని నిర్వాహకులు మరియు రక్తదానం చేసిన విద్యార్థులందరినీ పేరుపేరునా అభినందిస్తున్నామని తెలిపారు. కొవ్వూరు రమేష్ రెడ్డి డాక్టర్ పి ఏ ఓ నరసింహ, రోట్రాక్ట్ డిస్టిక్ రెప్రజెంటేటివ్ తోట తేజ లు మాట్లాడుతూ రక్తదానం ప్రయోజనాలు రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాలు ఆ రక్తం సమాజంలోని అవసరమైన వారికి ఉపయోగపడే సందర్భాలను అవయవ దానం ప్రాముఖ్యతను తెలియజేశారు సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ చంద్రబాబు సెక్రటరీ ట్రెజరర్ మరియు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కె గోపాల్, రోటేరియన్స్ జాకీర్ అహ్మద్, కే రవికుమార్ రెడ్డి, జి శ్రీధర్ శర్మ, దొంతు బాలాజీ, పెంచలయ్య, పాలగిరి ఖాదర్ బాషా, వంక దార నరసింహులు, సంజీవ రాయుడు, సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

